PRGI - TGTEL/25/A0348

జాతీయ తెలుగు దినపత్రిక

సందేశం టైమ్స్

నిజం దాగదు - వార్త ఆగదు

Published by
తెలంగాణ | ఆంధ్రప్రదేశ్

సందేశం టైమ్స్
జాతీయ తెలుగు దిన పత్రిక

సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల నుండి జిల్లాల నియోజకవర్గాల ఇన్చార్జిలు మరియు మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను ఆసక్తి గలవారు సంప్రదించండి.
శెట్టి వెంకటేష్ గౌడ్ సీఈవో
సెల్ నెంబర్ : 9052045 435,9542522611.

సోమవారం 16 నవంబర్ 2026 | పేజీలు : 08 | వెల : 2/- | సంపుటి: 02 . సంచిక : 165 | ప్రచురణ : సూర్యాపేట | ఎడిటర్ : శెట్టి వెంకటేష్



తెలంగాణలో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌కు సర్వం సిద్ధం.. అధికారిక లోగో, మస్కట్ ఆవిష్కరించిన సీఎం రేవంత్ రెడ్డి, కేంద్ర మంత్రి మాండవీయ

నవంబర్ 16 (సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక): తెలంగాణ రాష్ట్రానికి జాతీయ క్రీడా రంగంలో మరో ప్రతిష్ఠాత్మక అవకాశం దక్కింది. ఈ ఏడాది డిసెంబర్ 11 నుంచి 22వ తేదీ వరకు తెలంగాణ వేదికగా జరగనున్న 8వ ఖేలో ఇండియా యూత్ గేమ్స్–2026కు సంబంధించిన అధికారిక లోగో, మస్కట్‌ను ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి, కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ మన్‌సుఖ్ మాండవీయ ఆదివారం న్యూఢిల్లీలో ఆవిష్కరించారు. కేంద్ర మంత్రి అధికారిక నివాసంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసుల శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, రాష్ట్ర మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ క్రీడా సలహాదారు ఏపీ జితేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు తదితర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఖేలో ఇండియా యూత్ గేమ్స్ నిర్వహణకు తెలంగాణ ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌తో పాటు ఖమ్మం, కరీంనగర్, హనుమకొండ, మహబూబ్‌నగర్, నిజామాబాద్ నగరాల్లో మొత్తం ఆరు ప్రాంతాల్లో క్రీడా పోటీలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు. ఈ క్రీడా సంబరాల్లో సుమారు 8 వేల మంది క్రీడాకారులు, ఇతర ప్రతినిధులు పాల్గొననుండగా, 27 పోటీ క్రీడాంశాలతో పాటు రెండు ప్రదర్శన క్రీడలు కలిపి మొత్తం 29 విభాగాల్లో పోటీలు జరగనున్నాయి. ఆర్చరీ, అథ్లెటిక్స్, బ్యాడ్మింటన్, బాస్కెట్‌బాల్, బాక్సింగ్, సైక్లింగ్, ఫెన్సింగ్, ఫుట్‌బాల్, హాకీ, జూడో, కబడ్డీ, ఖోఖో, స్విమ్మింగ్, షూటింగ్, టేబుల్ టెన్నిస్, టెన్నిస్, వాలీబాల్, వెయిట్‌లిఫ్టింగ్, రెజ్లింగ్ తదితర క్రీడల్లో యువ క్రీడాకారులు తమ ప్రతిభను చాటుకోనున్నారు. ఈసారి తొలిసారిగా సాఫ్ట్‌బాల్‌ను పోటీ క్రీడాంశంగా చేర్చగా, సెయిలింగ్, కర్రసాము ప్రదర్శన క్రీడలుగా చోటు దక్కించుకున్నాయి. తెలంగాణ సాంస్కృతిక వారసత్వం, క్రీడా స్ఫూర్తిని ప్రతిబింబించేలా రూపొందించిన అధికారిక లోగోలో కాకతీయ కళాతోరణం, హుస్సేన్‌సాగర్‌లోని బుద్ధ విగ్రహం, తంగేడు పువ్వు, క్రీడాకారుల ఆకృతులతో పాటు రాష్ట్ర చారిత్రక, సాంస్కృతిక ప్రత్యేకతలకు ప్రాధాన్యతనిచ్చారు. ఈ క్రీడలకు రూపొందించిన ‘నీలమణి’ మస్కట్ యువతలో ఉత్సాహం, చురుకుదనం, ధైర్యం, పట్టుదల, క్రీడాస్ఫూర్తికి ప్రతీకగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు. మరోవైపు రాష్ట్రంలో క్రీడారంగ అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గత మూడేళ్లలో రాష్ట్ర క్రీడా బడ్జెట్‌ను రూ.113 కోట్ల నుంచి రూ.465 కోట్లకు పెంచినట్లు వివరించారు. ఇప్పటికే రాష్ట్రవ్యాప్తంగా 61 మినీ స్టేడియాల నిర్మాణం పూర్తయిందని, మరో 15 స్టేడియాల పనులు వివిధ దశల్లో కొనసాగుతున్నాయని తెలిపారు. యువతను క్రీడల వైపు ప్రోత్సహించడం ద్వారా ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణంతో పాటు మాదకద్రవ్యాల వ్యసనం వంటి సామాజిక సమస్యల నుంచి వారిని దూరంగా ఉంచవచ్చని ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. జాతీయ స్థాయి క్రీడా పోటీల నిర్వహణకు తెలంగాణకు అవకాశం కల్పించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ, ఈ ప్రతిష్ఠాత్మక క్రీడా ఉత్సవాలను విజయవంతంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని ముఖ్యమంత్రి స్పష్టం చేశారు.

పెట్టుబడిదారుల్లో భరోసా నింపిన కేంద్ర మంత్రులు.. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి కేంద్రం సంపూర్ణ సహకారం.. ఉపరాష్ట్రపతి సహా ఆరుగురు కేంద్ర మంత్రులకు సీఎం చంద్రబాబు కృతజ్ఞతలు



నవంబర్ 16 (సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక): ఆంధ్రప్రదేశ్‌ను దేశంలోనే అత్యంత ఆకర్షణీయమైన పెట్టుబడుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో విశాఖపట్నం వేదికగా నవంబర్ 12, 13 తేదీల్లో నిర్వహించిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు (CII Partnership Summit–2026) విజయవంతంగా ముగిసింది. ఈ ప్రతిష్ఠాత్మక అంతర్జాతీయ సదస్సుకు భారత ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్‌తో పాటు కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు, కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి, కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ తదితర కేంద్ర మంత్రులు హాజరై రాష్ట్ర పారిశ్రామిక అభివృద్ధికి తమ శాఖల ద్వారా అందించగల సహకారంపై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా పెట్టుబడిదారుల్లో విశ్వాసం పెంచేలా కేంద్ర ప్రభుత్వం నుంచి లభించనున్న విధానపరమైన, మౌలిక సదుపాయాల, వాణిజ్య, ఇంధన, రవాణా రంగాల సహకారాన్ని వివరించిన కేంద్ర మంత్రులందరికీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కృతజ్ఞతలు తెలిపారు. దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులకు ఆంధ్రప్రదేశ్‌లో అపారమైన అవకాశాలు ఉన్నాయని, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయంతో పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుమతులు, మౌలిక వసతులు, విధానపరమైన మద్దతు కల్పించేందుకు కృషి చేస్తున్నామని ప్రభుత్వం స్పష్టం చేసింది. 'నావిగేటింగ్ ది న్యూ వరల్డ్ ఆర్డర్: ట్రేడ్, టెక్నాలజీ, ట్రస్ట్ అండ్ థాట్ లీడర్‌షిప్' అనే ఇతివృత్తంతో జరిగిన ఈ సదస్సులో దాదాపు 58 దేశాల నుంచి 3,800 మందికి పైగా ప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, అంతర్జాతీయ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. కేంద్ర వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ భారతదేశం అంతర్జాతీయ పెట్టుబడులకు విశ్వసనీయమైన గమ్యస్థానమని పేర్కొంటూ, ప్రపంచ జీడీపీలో సుమారు మూడొంతుల మార్కెట్‌ను చేరుకునే అవకాశాలను భారతదేశం వాణిజ్య ఒప్పందాల ద్వారా సాధిస్తోందని వివరించారు. పెట్టుబడిదారులకు మార్కెట్ అందుబాటు, సాంకేతిక సామర్థ్యం, విశ్వసనీయత అనే మూడు అంశాలపై భరోసా కల్పించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పెట్టుబడిదారులకు ఇవ్వాల్సిన ప్రోత్సాహకాలను సకాలంలో చెల్లించేందుకు ఎస్క్రో ఖాతా విధానం తీసుకురావడాన్ని ప్రశంసించారు. పరిశ్రమల స్థాపనకు అవసరమైన అనుకూల వాతావరణం, అంతర్జాతీయ మార్కెట్లతో అనుసంధానం, పరిశోధన, అభివృద్ధి కేంద్రాల ఏర్పాటుకు కేంద్రం నుంచి సహకారం అందించగల అవకాశాలను వివరించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా సదస్సు ప్రారంభ కార్యక్రమంలో పాల్గొని దేశ భద్రత, స్థిరమైన పాలన, పెట్టుబడులకు అనుకూలమైన వాతావరణం వంటి అంశాలపై కేంద్ర ప్రభుత్వ దృక్పథాన్ని వివరించారు. కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు విమానాశ్రయాలు, విమానయాన కనెక్టివిటీ, విమాన కార్గో రవాణా, లాజిస్టిక్స్ రంగాల అభివృద్ధి ద్వారా రాష్ట్రంలో పరిశ్రమలు, పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభించే అవకాశాలను ప్రస్తావించారు. కేంద్ర నూతన, పునరుత్పాదక ఇంధన శాఖ మంత్రి ప్రహ్లాద్ జోషి ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో కీలక కేంద్రంగా అభివర్ణించారు. సదస్సులో పునరుత్పాదక ఇంధన రంగానికి సంబంధించి రూ.43,871 కోట్ల పెట్టుబడులకు సంబంధించిన 17 అవగాహన ఒప్పందాలు, మూడు ప్రభుత్వ ఉత్తర్వులు మార్పిడి కాగా, వీటి ద్వారా సుమారు 4,700 మందికి ఉపాధి అవకాశాలు కలగనున్నాయని వెల్లడించారు. సోలార్ విద్యుత్, గ్రీన్ ఎనర్జీ, గ్రీన్ హైడ్రోజన్, ఇంధన భద్రత వంటి రంగాల్లో పెట్టుబడులకు ఉన్న అవకాశాలను వివరించారు. కేంద్ర రోడ్డు రవాణా, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ ఆంధ్రప్రదేశ్‌లో సుమారు రూ.3 లక్షల కోట్ల విలువైన రహదారి మౌలిక వసతుల ప్రాజెక్టుల ప్రణాళికను వెల్లడించారు. ఇప్పటికే రూ.60 వేల కోట్లతో 4,750 కిలోమీటర్ల రహదారుల పనులు పూర్తయ్యాయని, మరో రూ.లక్ష కోట్లతో 2,500 కిలోమీటర్ల పనులు కొనసాగుతున్నాయని, రూ.1.20 లక్షల కోట్లతో 4,600 కిలోమీటర్ల రహదారుల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు వివరించారు. బెంగళూరు–కడప–విజయవాడ గ్రీన్‌ఫీల్డ్ కారిడార్, రాయ్‌పూర్–విశాఖపట్నం కారిడార్, పోర్టుల అనుసంధాన రహదారులు, రింగ్‌రోడ్లు, ఎక్స్‌ప్రెస్‌వేల నిర్మాణం ద్వారా పారిశ్రామిక రవాణా వ్యయాలు తగ్గి పెట్టుబడులకు మరింత అనుకూలత ఏర్పడుతుందని తెలిపారు. ఈ మౌలిక వసతులు రాష్ట్ర పారిశ్రామిక, ఆర్థిక అభివృద్ధికి కీలకంగా మారనున్నాయి. మరోవైపు ఆహార శుద్ధి పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి కేంద్ర ఆహార శుద్ధి పరిశ్రమల శాఖ మంత్రి చిరాగ్ పాశ్వాన్‌తోనూ ముఖ్యమంత్రి చర్చలు జరిపారు. వ్యవసాయ ఉత్పత్తులకు విలువ జోడింపు, ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల స్థాపన, రైతులకు అదనపు ఆదాయ అవకాశాల కల్పనపై దృష్టి సారించారు. సదస్సు ముగింపు కార్యక్రమానికి హాజరైన ఉపరాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్ ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడుల ద్వారా సాధిస్తున్న అభివృద్ధిని ప్రశంసించారు. 2024 జూన్ నుంచి రాష్ట్రంలో రూ.22 లక్షల కోట్లకు పైగా విలువైన 714 పెట్టుబడి ప్రాజెక్టులు ఆకర్షించామని పేర్కొంటూ, పెట్టుబడి ప్రతిపాదనలను వాస్తవ పరిశ్రమలుగా మార్చి ఉపాధి అవకాశాలను కల్పించాల్సిన అవసరాన్ని నొక్కిచెప్పారు. కృత్రిమ మేధస్సు, సెమికండక్టర్లు, క్వాంటం టెక్నాలజీ, బయోటెక్నాలజీ, గ్రీన్ ఎనర్జీ, ఏరోస్పేస్, ఆధునిక తయారీ రంగాల్లో ఆంధ్రప్రదేశ్‌కు మంచి భవిష్యత్తు ఉందని అభిప్రాయపడ్డారు. సదస్సు ద్వారా పెట్టుబడుల ప్రతిపాదనలను కార్యరూపంలోకి తీసుకురావడం, పరిశ్రమల స్థాపన వేగవంతం చేయడం, యువతకు ఉపాధి కల్పించడం ప్రధాన లక్ష్యాలుగా రాష్ట్ర ప్రభుత్వం ముందుకు సాగుతోంది. దాదాపు 58 దేశాల ప్రతినిధులు, అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు ఒకే వేదికపైకి రావడం విశాఖపట్నానికి అంతర్జాతీయ గుర్తింపును తీసుకురావడంతో పాటు ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ పెట్టుబడుల పటంలో మరింత బలంగా నిలిపిందని పారిశ్రామిక వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సమన్వయం, అంతర్జాతీయ సంస్థల భాగస్వామ్యం, పెట్టుబడిదారులకు కల్పిస్తున్న భరోసా రాష్ట్రాన్ని పారిశ్రామికంగా అభివృద్ధి చేసేందుకు దోహదపడతాయని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. సదస్సుకు విచ్చేసి రాష్ట్ర అభివృద్ధికి తమ శాఖల ద్వారా సహకారం అందించేందుకు ముందుకొచ్చిన భారత ఉపరాష్ట్రపతి, కేంద్ర మంత్రులు, అంతర్జాతీయ ప్రతినిధులు, సీఐఐ నిర్వాహకులు, పారిశ్రామికవేత్తలు, పెట్టుబడిదారులందరికీ ముఖ్యమంత్రి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

అభివృద్ధి, సంక్షేమం జోడెడ్లుగా ప్రజా ప్రభుత్వం.. తిరుమలాయపాలెం మండలంలో కొత్తగా 1,123 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు పంపిణీ



నవంబర్ 16 (సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక): అభివృద్ధి, సంక్షేమాన్ని రెండు కళ్లుగా భావిస్తూ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార, పౌర సంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం బీరోలు గ్రామంలో ఆదివారం సాయంత్రం నిర్వహించిన కార్యక్రమంలో మండలానికి కొత్తగా మంజూరైన 1,123 చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి లబ్ధిదారులకు మంత్రి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకులు పేదల సంక్షేమాన్ని విస్మరించారని, అర్హులైన పేదలకు పింఛన్లు, కొత్త రేషన్ కార్డులు అందించడంలో నిర్లక్ష్యం వహించారని విమర్శించారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల జీవన ప్రమాణాలను మెరుగుపరిచేందుకు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై క్వింటాలుకు రూ.500 బోనస్, కొత్త రేషన్ కార్డుల పంపిణీ వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వివరించారు. అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేయూత పింఛన్లు అందిస్తూ ప్రభుత్వం అండగా నిలుస్తోందన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్నామని, మొదటి విడతలో 4.5 లక్షలు, రెండో విడతలో 2.5 లక్షల ఇళ్లను మంజూరు చేశామని వెల్లడించారు. హైదరాబాద్‌లో పేదల కోసం అదనంగా లక్ష ఇళ్లను కేటాయించినట్లు తెలిపారు. మొత్తం రూ.40 వేల కోట్ల వ్యయంతో ఎనిమిది లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్న లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని, మూడో, నాలుగో విడతల్లోనూ అర్హులైన వారికి ఇళ్లు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. ఈ నెలాఖరులోగా తుది బిల్లుల మంజూరుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. తిరుమలాయపాలెం మండలంలో ఇప్పటికే 9,024 మంది లబ్ధిదారులకు ప్రతినెలా రూ.2.99 కోట్ల పింఛన్లు అందుతున్నాయని, తాజాగా మరో 1,123 మందికి రూ.38.76 లక్షల విలువైన పింఛన్లు మంజూరయ్యాయని మంత్రి వివరించారు. పాలేరు నియోజకవర్గ పరిధిలో ఇప్పటివరకు 37,039 మందికి ప్రతినెలా రూ.8.69 కోట్ల పింఛన్లు అందుతుండగా, తాజాగా అదనంగా 5,279 మందికి రూ.1.43 కోట్ల విలువైన పింఛన్లు మంజూరైనట్లు వెల్లడించారు. నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీలో 968, కూసుమంచి మండలంలో 1,126, ఖమ్మం రూరల్ మండలంలో 882, నేలకొండపల్లి మండలంలో 1,175, తిరుమలాయపాలెం మండలంలో 1,123 మందికి కొత్తగా పింఛన్లు మంజూరయ్యాయని తెలిపారు. సంక్షేమంతో పాటు గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో రూ.26 కోట్లతో 100 పడకల ఆసుపత్రి, రూ.46 కోట్లతో ఐటీఐ కళాశాల నిర్మాణ పనులు చేపట్టినట్లు వెల్లడించారు. గ్రామాల్లో సీసీ రహదారుల నిర్మాణంతో పాటు డొంకలు, మట్టి రహదారులను తారు రహదారులుగా అభివృద్ధి చేస్తున్నామని, ప్రజలకు మెరుగైన వైద్యం, విద్యా సదుపాయాలు కల్పించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు రామసహాయం నరేష్ రెడ్డి, మండల అధ్యక్షుడు కొప్పుల అశోక్, ఆత్మ కమిటీ పాలేరు నియోజకవర్గ చైర్మన్ చావా శివరామకృష్ణ, మాజీ జెడ్పీటీసీ బెల్లం శ్రీనివాస్, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, పలువురు సర్పంచులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బంగాళాఖాతంలో బలపడుతున్న వాయుగుండం.. ఏపీకి తీవ్ర తుఫాన్ ముప్పు.. ఉత్తరాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు.. నాలుగు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్



నవంబర్ 16 (సందేశం టైమ్స్ జాతీయ తెలుగు దినపత్రిక): ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి మరో తుఫాన్ ముప్పు పొంచి ఉంది. ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం క్రమంగా బలపడి వాయుగుండంగా మారడంతో రానున్న రోజుల్లో తీవ్ర తుఫాన్‌గా రూపాంతరం చెందే అవకాశముందని భారత వాతావరణ శాఖ (IMD) హెచ్చరించింది. నవంబర్ 13న ఆగ్నేయ బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం 14వ తేదీ నాటికి బలపడి, నవంబర్ 15న వాయుగుండంగా మారింది. ప్రస్తుతం ఉత్తర వాయవ్య దిశగా కదులుతున్న ఈ వాయుగుండం నవంబర్ 16 నాటికి దక్షిణ మధ్య, దానికి ఆనుకుని ఉన్న పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తుఫాన్‌గా, నవంబర్ 17 నాటికి తీవ్ర తుఫాన్‌గా బలపడే అవకాశం ఉందని వాతావరణ శాఖ తాజా బులెటిన్‌లో వెల్లడించింది. అనంతరం మరింత తీవ్రత పెంచుకుంటూ ఉత్తర వాయవ్య దిశగా ఆంధ్రప్రదేశ్ తీర ప్రాంతం వైపు కదిలే సూచనలు ఉన్నాయని పేర్కొంది. అయితే తుఫాన్ తీరం దాటే ప్రాంతం, సమయం, తీవ్రతపై ఇంకా స్పష్టత రావాల్సి ఉందని, తదుపరి వాతావరణ నివేదికలను బట్టి పరిస్థితుల్లో మార్పులు ఉండవచ్చని అధికారులు తెలిపారు. ఈ తుఫాన్ ప్రభావంతో నవంబర్ 18 నుంచి రాష్ట్రంలోని తీర ప్రాంతాల్లో వర్షాలు ప్రారంభమై 19, 20 తేదీల్లో ఉత్తర కోస్తాంధ్రలో భారీ నుంచి అతి భారీ వర్షాలు, అక్కడక్కడ అత్యంత భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. ముఖ్యంగా శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాల్లో వర్షాల తీవ్రత ఎక్కువగా ఉండవచ్చని హెచ్చరికలు జారీ అయ్యాయి. నవంబర్ 18న శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు జిల్లాల్లో భారీ వర్షాలకు అవకాశం ఉండగా, నవంబర్ 19న శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, అనకాపల్లి జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు జిల్లాలకు ఎల్లో అలర్ట్ హెచ్చరికలు జారీ అయ్యాయి. నవంబర్ 20న కూడా ఉత్తర కోస్తాంధ్రలో భారీ వర్షాలు కొనసాగవచ్చని వాతావరణ శాఖ అంచనా వేసింది. తుఫాన్ ప్రభావంతో తీర ప్రాంతాల్లో బలమైన ఈదురుగాలులు వీచే అవకాశం ఉందని, సముద్రం అల్లకల్లోలంగా మారవచ్చని హెచ్చరించింది. గంటకు 40 నుంచి 50 కిలోమీటర్ల వేగంతో, అప్పుడప్పుడు మరింత వేగంతో గాలులు వీచే పరిస్థితులు ఏర్పడవచ్చని తెలిపింది. ఇప్పటికే సముద్రంలో చేపల వేటకు వెళ్లిన మత్స్యకారులు తక్షణమే తీరానికి తిరిగి రావాలని, నవంబర్ 16 నుంచి తదుపరి హెచ్చరికలు వచ్చే వరకు సముద్రంలోకి చేపల వేటకు వెళ్లవద్దని అధికారులు స్పష్టం చేశారు. విశాఖపట్నం, గంగవరం, కాకినాడతో పాటు ఇతర తీరప్రాంత నౌకాశ్రయాల్లో ముందస్తు హెచ్చరిక చర్యలు చేపట్టారు. తీరప్రాంత గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, అధికారుల సూచనలను పాటించాలని విపత్తు నిర్వహణ శాఖ సూచించింది. లోతట్టు ప్రాంతాల ప్రజలు వర్షాల సమయంలో అప్రమత్తంగా ఉండటంతో పాటు అవసరమైన నిత్యావసర వస్తువులు, మందులు సిద్ధంగా ఉంచుకోవాలని సూచిస్తున్నారు. రైతులు కోతకు సిద్ధంగా ఉన్న పంటలు, ధాన్యం, వ్యవసాయ ఉత్పత్తులను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. విద్యుత్ స్తంభాలు, చెట్లు, బలహీనమైన నిర్మాణాల సమీపంలో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలని, వాతావరణ శాఖ, రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ విడుదల చేసే తాజా హెచ్చరికలను ఎప్పటికప్పుడు గమనించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. తుఫాన్ గమనం, తీవ్రతపై భారత వాతావరణ శాఖ నిరంతరం పర్యవేక్షణ కొనసాగిస్తుండగా, రాష్ట్ర ప్రభుత్వం కూడా తీరప్రాంత జిల్లాల అధికారులను అప్రమత్తం చేసి అవసరమైన ముందస్తు సహాయక చర్యలకు సిద్ధమవుతోంది.



నేరాల నియంత్రణకు రాత్రివేళ పోలీస్ నిఘా మరింత కట్టుదిట్టం – జిల్లా ఎస్పీ కె. నరసింహ

సూర్యాపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్ జిల్లా కో గుర్తింపు, ఆధారాల సేకరణ, కేసుల దర్యాప్తులో ఆధునిక ఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): నేరాల నియంత్రణకు పద్ధతులను వినియోగించుకోవాలని, కేసుల పురోగతిని ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రివేళ పోలీస్ నిఘాను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలని మరింత కట్టుదిట్టం చేయాలని జిల్లా ఎస్పీ కె. నరసింహ సూచించారు. సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తృతం ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. నెలవారీ చేయాలని పేర్కొన్నారు. అలవాటుగా నేరాలకు పాల్పడే పోలీస్ అధికారుల సమీక్ష సమావేశంలో భాగంగా శనివారం వ్యక్తులపై అవసరమైన షీట్లు నమోదు చేయాలని, జిల్లా పోలీస్ కార్యాలయంలో కోదాడ డివిజన్ పరిధిలోని రౌడీషీటర్లు, పాత నేరస్తుల కదలికలను డిజిటల్ మ్యాపింగ్, పోలీస్ అధికారులతో ఆయన సమీక్ష సమావేశం జియో ట్యాగింగ్ ద్వారా నమోదు చేసి నిరంతరం నిర్వహించారు. ఈ సందర్భంగా పెండింగ్ కేసులు, పర్యవేక్షించాలని ఆదేశించారు. జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో దర్యాప్తులో ఉన్న కేసుల పురోగతి, కోర్టు మానిటరింగ్, తనిఖీలను మరింత పటిష్టం చేసి నకిలీ వస్తువులు, నేరస్తులకు శిక్షల శాతం పెంపు, ట్రాఫిక్ నిబంధనల అమలు నిషేధిత వస్తువులు జిల్లాలోకి, రాష్ట్రంలోకి రాకుండా కఠిన తదితర అంశాలను సమీక్షించారు. ప్రతి కేసులో నాణ్యమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. రోడ్డు ప్రమాదాల్లో దర్యాప్తు చేపట్టి బాధితులకు త్వరితగతిన న్యాయం గాయపడిన బాధితులకు పీఎం రాహత్ పథకం కింద అందించాలని సూచించారు. రాత్రివేళ పెట్రోలింగ్‌ను సత్వర వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని నిరంతరం అప్రమత్తంగా నిర్వహిస్తూ అనుమానాస్పద అధికారులకు సూచించారు. ప్రజలకు భద్రత కల్పించడం, వ్యక్తుల కదలికలు, అక్రమ రవాణా, అసాంఘిక వారిలో భరోసా, ధైర్యాన్ని నింపడం పోలీసుల ప్రధాన కార్యకలాపాలు, కొత్త వ్యక్తుల సంచారంపై ప్రత్యేక నిఘా బాధ్యత అని పేర్కొంటూ నేర నియంత్రణ, శాంతిభద్రతల ఉంచాలని ఆదేశించారు. అనుమానాస్పద వ్యక్తులు పరిరక్షణలో ప్రతి పోలీస్ అధికారి బాధ్యతాయుతంగా తారసపడినప్పుడు వారి వేలిముద్రలను సేకరించి తనిఖీ వ్యవహరించాలని ఎస్పీ ఆదేశించారు. ఈ సమావేశంలో చేయడంతో పాటు పోలీస్ డేటాబేస్‌లో నేర చరిత్రను సూర్యాపేట, కోదాడ డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఇన్స్పెక్టర్లు పరిశీలించాలని సూచించారు. గతంలో దొంగతనాలు, ఇతర శివశంకర్, ప్రతాపలింగం, రామకృష్ణారెడ్డి, చరమందరాజు, నేరాలకు పాల్పడిన వ్యక్తులను గుర్తించడం ద్వారా స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రామారావు, సైబర్ సెక్యూరిటీ సెల్ నేరాలను ముందుగానే అరికట్టవచ్చని తెలిపారు. సాంకేతిక ఇన్స్పెక్టర్ శివకుమార్, డివిజన్ ఎస్ఐలు, ఇతర పోలీస్ పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకుంటూ నేరస్థుల సిబ్బంది పాల్గొన్నారు.

తిరుమలాపూర్ అంగన్వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



మెదక్, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి) మెదక్ జిల్లా శంకరంపేట మండలం తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ చిన్నారులు, కిశోర బాలికలు, వార్డు సభ్యురాలు శాంత, బాలల తల్లులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కిశోర బాలికలకు 18 సంవత్సరాలు నిండకముందే వివాహం చేసుకోవద్దని, బాల్యవివాహాల వల్ల కలిగే అనర్థాలు, భవిష్యత్తులో ఎదురయ్యే సమస్యలపై అవగాహన కల్పించారు. బాలికలు తమ ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వ్యక్తిగత పరిశుభ్రత, పోషకాహారం, ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. అదేవిధంగా బాలల హక్కులు, విద్య, ఆరోగ్యం ప్రాముఖ్యతను తెలియజేస్తూ చిన్నారుల్లో ఆనందం, ఉత్సాహం నింపారు. చిన్నారులు, కిశోర బాలికలు, తల్లుల భాగస్వామ్యంతో బాలల దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



అందోల్ (సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరడిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని వడ్ల అంజమ్మ మృతి పట్ల సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా నిలుస్తూ గ్రామపంచాయతీ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు దేవరాజ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని పలువురు అభినందించారు. వడ్ల అంజమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ప్రార్థించారు.

సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ ఆధ్వర్యంలో మృతురాలి కుటుంబానికి రూ.5 వేల ఆర్థిక సహాయం



అందోల్ నవంబర్ 15(సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి జిల్లా అందోల్ మండలం నేరడిగుంట గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డం లచ్చమ్మ మృతి పట్ల సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పాలకవర్గం తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. ఈ సందర్భంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి, వారికి అండగా నిలుస్తూ గ్రామపంచాయతీ తరఫున రూ.5,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఈశ్వర్, ఒగ్గు మల్లేశం, ఒగ్గు దేవరాజ్‌తో పాటు గ్రామస్తులు పాల్గొని మృతురాలి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. కష్టకాలంలో బాధిత కుటుంబానికి అండగా నిలిచిన సర్పంచ్ ఒగ్గు సాయికిరణ్, గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని పలువురు అభినందించారు. గడ్డం లచ్చమ్మ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని భగవంతుడిని ప్రార్థించారు.



వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ధ్వంసంపై హిందూ సంఘాల ఆగ్రహం.. నర్సాపూర్‌లో భారీ నిరసన ర్యాలీ

మెదక్ జిల్లా నర్సాపూర్, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్ పట్టణంలోని పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో స్వామివారి విగ్రహం ధ్వంసం చేసిన ఘటనపై హిందూ ధార్మిక సంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశాయి. ఈ ఘటనను నిరసిస్తూ హిందూ సంఘాల ఆధ్వర్యంలో భారీ ర్యాలీ, నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు, పీఠాధిపతులు మాట్లాడుతూ ఆలయంలో విగ్రహాన్ని ధ్వంసం చేసిన ఘటనకు బాధ్యులైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ధ్వంసమైన స్వామివారి విగ్రహాన్ని తిరిగి పునఃప్రతిష్ఠ చేయడంతో పాటు ఆలయాన్ని పునర్నిర్మించాలని కోరారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలకు చెందిన నాయకులు సైతం పాల్గొని సంఘీభావం తెలిపారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ఆలయ పునర్నిర్మాణానికి ప్రభుత్వం అవసరమైన చర్యలు చేపట్టాలని నాయకులు డిమాండ్ చేశారు.

నర్సాపూర్‌లో ఘోర రోడ్డు ప్రమాదం.. హెడ్ కానిస్టేబుల్ మృతి



మెదక్ జిల్లా, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): నర్సాపూర్ పట్టణ పరిధిలోని న్యూ క్లాసిక్ గార్డెన్స్ సమీపంలో శుక్రవారం అర్ధరాత్రి జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మెదక్ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్న మహమ్మద్ తాహెర్ (54) అక్కడికక్కడే మృతిచెందారు. ఈ ప్రమాదంలో ఆయన కుమారుడు మహమ్మద్ ఖాజా మొయినుద్దీన్ (19)తో పాటు మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న చిగురు ప్రదీప్ (27), తలారి నవీన్ (27) తీవ్రంగా గాయపడ్డారు. పోలీసుల వివరాల ప్రకారం.. న్యూ క్లాసిక్ గార్డెన్స్‌లో జరిగిన శుభకార్యానికి హాజరై తన కుమారుడితో కలిసి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తుండగా రాత్రి సుమారు 11.15 గంటల సమయంలో నర్సాపూర్ నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్న గుర్తుతెలియని కారు అతివేగంగా వచ్చి వారి వాహనాన్ని ఢీకొట్టింది. ఈ ఘటనలో వెనుక కూర్చున్న తాహెర్ తీవ్ర గాయాలతో అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, ఆయన కుమారుడు తీవ్రంగా గాయపడ్డాడు. అనంతరం అదుపుతప్పిన కారు కొద్దిదూరంలో వస్తున్న మరో ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో రామచంద్రాపురం గ్రామానికి చెందిన చిగురు ప్రదీప్, తలారి నవీన్ గాయాలపాలయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌లో నర్సాపూర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స నిమిత్తం ఖాజా మొయినుద్దీన్‌ను సంగారెడ్డిలోని ధరణి ఆసుపత్రికి, మిగిలిన క్షతగాత్రులను నూరారంలోని మల్లారెడ్డి ఆసుపత్రికి తరలించినట్లు సమాచారం. మృతదేహాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించిన పోలీసులు, మృతుడి భార్య సజిదా జబీన్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ప్రమాదానికి కారణమైన గుర్తుతెలియని కారు, దాని డ్రైవర్‌ను గుర్తించేందుకు పరిసర ప్రాంతాల్లోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తూ గాలింపు చర్యలు చేపట్టారు. బాధ్యులను గుర్తించి చట్టప్రకారం చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు. విధుల్లో ఉన్న పోలీసు సిబ్బంది కుటుంబంలో విషాదం నెలకొనడంతో స్థానికంగా విషాదఛాయలు అలముకున్నాయి. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, అతివేగం, నిర్లక్ష్యపు డ్రైవింగ్‌కు దూరంగా ఉండాలని, రాత్రివేళల్లో మరింత అప్రమత్తంగా ప్రయాణించాలని, మద్యం సేవించి వాహనాలు నడపవద్దని పోలీసులు సూచించారు.



నిరుపేదల వైద్యానికి సీఎం సహాయనిధి అండ.. రూ.5 లక్షల విలువైన ఎల్ఓసీలు అందజేత

పటాన్‌చెరు, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి బి. సంప్రదించి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక డేవిడ్): నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంతో సహాయం అందించాలని దరఖాస్తు చేసుకున్నారు. ఈ పాటు వారికి ఆర్థికంగా అండగా నిలవడంలో ముఖ్యమంత్రి మేరకు ప్రభుత్వం రూ.5 లక్షల విలువైన లెటర్ ఆఫ్ క్రెడిట్ సహాయనిధి ఎంతగానో తోడ్పడుతోందని పటాన్‌చెరు (ఎల్ఓసీ)లను మంజూరు చేయగా, శనివారం ఎమ్మెల్యే ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి (జీఎంఆర్) తెలిపారు. గూడెం మహిపాల్ రెడ్డి తన చేతుల మీదుగా బాధితుల ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలోని చిట్కుల్ గ్రామానికి కుటుంబ సభ్యులకు అనుమతి పత్రాలను అందజేశారు. ఈ చెందిన కమ్మరి సుజాత, రామచంద్రాపురానికి చెందిన బండి సందర్భంగా సీఎం సహాయనిధి ద్వారా పేదలకు వైద్య సుజాతలు గత కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో ఖర్చుల భారం తగ్గించి మెరుగైన వైద్య సేవలు పొందేందుకు బాధపడుతూ మెరుగైన వైద్యం కోసం ఎమ్మెల్యే జీఎంఆర్‌ను ప్రభుత్వం సహకరిస్తోందని ఆయన పేర్కొన్నారు.



సెయింట్ డాన్ బాస్కో పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

జోగిపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): విద్యార్థిలో ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, దానిని గుర్తించి జోగిపేటలోని సెయింట్ డాన్ బాస్కో ఇంగ్లీష్ మీడియం ప్రోత్సహించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులు, హైస్కూల్‌లో బాలల దినోత్సవ వేడుకలను శుక్రవారం తల్లిదండ్రులపై ఉందని తెలిపారు. విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు చదువుతోపాటు క్రమశిక్షణ, మానవత్వం, నైతిక విలువలను నృత్యాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వివిధ వినోదభరిత అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ప్రదర్శనలతో తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జిన్సీ, ఆటపాటలు, ఆనందోత్సాహాల మధ్య పాఠశాల ప్రాంగణం సిస్టర్ అమల, ఇతర సిస్టర్స్, ఉపాధ్యాయులు, బోధనేతర సందడిగా మారింది. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు పాల్గొన్నారు. బాలల దినోత్సవ అడ్మినిస్ట్రేటర్ రెవ. ఫాదర్ ఎన్. సురేష్ మాట్లాడుతూ ప్రతి వేడుకలు విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపాయి.

ఛట్ పూజ జాగరణ వేదిక మార్పు.. భక్తులు గమనించాలి: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

పటాన్‌చెరు, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి బి. డేవిడ్): కార్యక్రమాలు నిర్వహించుకుని, అనంతరం మైత్రి మైదానంలో ఉత్తర భారతీయులు అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించుకునే జాగరణ కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు. సాకి చెరువు ఛట్ పూజ సందర్భంగా ఆదివారం సాయంత్రం పటాన్‌చెరు కట్టపై చలి తీవ్రత అధికంగా ఉండటంతో పాటు భక్తుల డివిజన్ పరిధిలోని సాకి చెరువు కట్టపై నిర్వహించ తలపెట్టిన ఆరోగ్యానికి, భద్రతకు ఎలాంటి ఇబ్బందులు కలగకూడదనే జాగరణ కార్యక్రమ వేదికను మైత్రి మైదానానికి మారుస్తున్నట్లు ఉద్దేశంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు ఎమ్మెల్యే పేర్కొన్నారు. పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. భక్తులు కావున భక్తులందరూ వేదిక మార్పును గమనించి, ముందుగా సాకి చెరువు వద్ద సంప్రదాయబద్ధంగా పూజా సహకరించాలని ఆయన కోరారు.

నెహ్రూ ఆశయాలే దేశాభివృద్ధికి మార్గదర్శకాలు.. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం: కన్నెబోయిన గోపి యాదవ్



చింతకాని, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ ఆశయాలు దేశాభివృద్ధికి మార్గదర్శకాలుగా నిలుస్తాయని చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కన్నెబోయిన గోపి యాదవ్ అన్నారు. నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 14న చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా గోపి యాదవ్ మాట్లాడుతూ ఆధునిక భారతదేశ నిర్మాణంలో, ప్రజాస్వామ్య పరిరక్షణలో జవహర్‌లాల్ నెహ్రూ చేసిన సేవలు చిరస్మరణీయమని, ఆయన ఆశయాలకు అనుగుణంగా సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తూ సంక్షేమ పాలన అందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, గీత కార్మికులు, చేనేత కార్మికులు తదితర అర్హులైన వర్గాలకు చెందిన సుమారు నాలుగున్నర లక్షల మందికి సామాజిక భద్రతా పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. పేదలు, బలహీన వర్గాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొన్నారు. ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం 'ఇందిరా జీవిత బీమా' పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ అంబటి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ నాయకులు కూరపాటి కిషోర్, బండెల నాగార్జున, నట్టు వెంకటేశ్వర్లు, ఇనుకుల్ల నాగనూరారెడ్డి, ఆలన్యం బనవయ్య, ఎన్.కె. కాసిం, పర్సగాని నతీష్, లింగం రాంబాబు, యడ్లపల్లి శ్రీనివాసరావు, శీలం శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



శ్రీ ఆదర్శ విద్యాలయంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

చింతకాని, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినమైన నవంబర్ 14ను చింతకాని మండలం నాగులవంచ గ్రామంలోని శ్రీ ఆదర్శ బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. విద్యాలయంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను విద్యార్థులు క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత తొలి అలవర్చుకుని ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకోవాలని ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పాఠశాల సూచించారు. చదువుతోపాటు నైతిక విలువలు, కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ పూలమాల వేసి ఘనంగా సేవాభావం, సృజనాత్మకతను పెంపొందించుకోవాలని, నేటి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బాలలే రేపటి దేశ భవిష్యత్తు అని పేర్కొన్నారు. ఈ బాలల దినోత్సవం కేవలం వేడుకలకు మాత్రమే పరిమితం కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ చావా అరుణ్ కుమార్, కాకుండా బాలల హక్కులు, విద్య, స్వేచ్ఛ, సమానత్వం, ఉపాధ్యాయులు అమరబోయిన సురేష్, జొన్నలగడ్డ వారి ఉజ్వల భవిష్యత్తు గురించి ప్రతి ఒక్కరూ శ్రీనివాస్, పందిరి పుల్లారావు, బోళ్ల రేణుక, పార్వతి, ఆలోచించాల్సిన రోజని అన్నారు. పిల్లలంటే ఎంతో ఇష్టపడే సుజాత, సుజిత, శిరీష తదితరులు పాల్గొన్నారు.



నేటి రాశి ఫలాలు – నవంబర్ 15, 2026 (ఆదివారం)

మేషం: ముఖ్యమైన వ్యవహారాల్లో సొంత ఆలోచనల కంటే అనుభవజ్ఞుల సలహాలు తీసుకోవడం మంచిది. స్వల్ప అనారోగ్య సమస్యలు ఇబ్బంది పెట్టవచ్చు. సంతానం విషయాల్లో ఇతరులతో విభేదాలు తలెత్తే అవకాశం ఉంది. విలువైన వస్తువుల విషయంలో అప్రమత్తంగా ఉండాలి. వృత్తి, వ్యాపారాల్లో స్వల్ప లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు అదనపు బాధ్యతలు పెరుగుతాయి.

వృషభం: ఆర్థిక పరిస్థితి కొంత గందరగోళంగా ఉంటుంది. తల్లిదండ్రుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి. అవసరమైన సమయంలో కుటుంబ సభ్యుల నుంచి ఆశించిన సహకారం లభించకపోవచ్చు. వృత్తి, వ్యాపారాల్లో ఒడిదుడుకులు ఎదురవుతాయి. చేపట్టిన పనుల్లో ఆటంకాలు కలుగుతాయి. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు మందకొడిగా సాగుతాయి.

మిథునం: విలువైన వస్త్రాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. ఇంటా బయట కీలక నిర్ణయాలు అమలు చేస్తారు. ఆదాయ మార్గాలు విస్తరిస్తాయి. వృత్తి, ఉద్యోగాల్లో మీ శ్రమకు తగిన గుర్తింపు లభిస్తుంది. వ్యాపారాల్లో స్థిరమైన లాభాలు పొందుతారు. దీర్ఘకాలిక రుణాల నుంచి ఉపశమనం లభిస్తుంది.

కర్కాటకం: ఆర్థిక ఇబ్బందుల కారణంగా కొత్త రుణాల కోసం ప్రయత్నించాల్సి వస్తుంది. ఇతరులతో అనవసర మాటపట్టింపులకు దూరంగా ఉండాలి. చేపట్టిన పనుల్లో శ్రమకు తగిన ఫలితం కనిపించకపోవచ్చు. కంటి సంబంధిత ఆరోగ్య సమస్యలు ఇబ్బంది పెట్టే సూచనలు ఉన్నాయి. కుటుంబ వాతావరణం కొంత చికాకుగా ఉంటుంది. వృత్తి, ఉద్యోగ వ్యవహారాలు నిదానంగా సాగుతాయి.

సింహం: ఇంట్లో శుభకార్యాలు నిర్వహిస్తారు. వృత్తి, ఉద్యోగాల్లో ఆశించిన మార్పులు చోటుచేసుకుంటాయి. కుటుంబ సభ్యులతో కలిసి విందు, వినోద కార్యక్రమాల్లో పాల్గొంటారు. స్థిరాస్తి కొనుగోలు ప్రయత్నాలు ఫలించే అవకాశాలు ఉన్నాయి. ఆదాయం పెరుగుతుంది. నూతన వ్యాపారాలు ప్రారంభించేందుకు అనుకూల సమయం. ఆర్థికంగా పురోగతి సాధిస్తారు.

కన్య: అనవసర ఖర్చుల విషయంలో ఆచితూచి వ్యవహరించాలి. ఇతరుల వ్యవహారాల్లో జోక్యం చేసుకోకుండా ఉండటం మంచిది. వృథా ప్రయాణాలు చేయాల్సి రావచ్చు. సమయానికి నిద్రాహారాలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటారు. వ్యాపారాల్లో స్వల్ప నష్టాలు వచ్చే సూచనలు ఉన్నాయి. ఉద్యోగులు అధికారుల ఆగ్రహానికి గురయ్యే అవకాశం ఉంది.

తుల: నిరుద్యోగులు ఉద్యోగ ప్రయత్నాలను వేగవంతం చేస్తారు. గృహ నిర్మాణానికి సంబంధించి కీలక నిర్ణయాలు తీసుకుంటారు. ఇంటా బయట గౌరవ మర్యాదలు పెరుగుతాయి. అవసరమైన సమయంలో ఆప్తుల నుంచి ఆర్థిక సహాయం అందుతుంది. వ్యాపారాలు సజావుగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగాల్లో అనుకూల వాతావరణం నెలకొంటుంది.

వృశ్చికం: ఉద్యోగంలో అధికారుల ఆదరణ పెరుగుతుంది. బంధుమిత్రుల నుంచి శుభకార్యాలకు ఆహ్వానాలు అందుతాయి. వ్యాపారాల్లో కుటుంబ పెద్దల సలహాలు ప్రయోజనకరంగా ఉంటాయి. నిరుద్యోగుల ప్రయత్నాలు ఫలించే సూచనలు ఉన్నాయి. కుటుంబ సభ్యులతో కలిసి దైవ సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. ఆర్థిక పరిస్థితి కొంత మెరుగుపడుతుంది.

ధనుస్సు: ఆదాయానికి మించి ఖర్చులు పెరిగే అవకాశం ఉంది. కొత్త రుణాల కోసం ప్రయత్నించాల్సి రావచ్చు. కుటుంబ సభ్యుల మాటలు మానసికంగా బాధ కలిగించవచ్చు. వ్యాపార, ఉద్యోగ రంగాల్లో గందరగోళ పరిస్థితులు ఎదురవుతాయి. ఇంటా బయట బాధ్యతలు పెరుగుతాయి. మానసిక ప్రశాంతతకు ప్రాధాన్యత ఇవ్వాలి.

మకరం: వాహన ప్రయాణాల్లో అప్రమత్తంగా ఉండాలి. చేపట్టిన పనులను మధ్యలోనే విరమించుకోవాల్సిన పరిస్థితులు రావచ్చు. వ్యాపారాల్లో ఇతరులతో వివాదాలకు దూరంగా ఉండటం మంచిది. కుటుంబ సభ్యులతో స్థిరాస్తి సంబంధిత వివాదాలు తలెత్తవచ్చు. ఉద్యోగాల్లో చేయని పనులకు నిందలు ఎదుర్కోవాల్సి రావచ్చు. నిరుద్యోగులకు కొంత నిరాశ ఎదురయ్యే సూచనలు ఉన్నాయి.

కుంభం: కీలక సమయాల్లో జీవిత భాగస్వామి సలహాలు తీసుకోవడం మంచిది. పెద్దల ఆరోగ్యానికి సంబంధించి శుభవార్తలు వింటారు. శత్రువులు సైతం మిత్రులుగా మారి సహకరిస్తారు. నూతన గృహ, వాహన యోగాలు ఉన్నాయి. వ్యాపారాలు లాభసాటిగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగాల్లో ఎదురయ్యే సమస్యలను సమయస్ఫూర్తితో అధిగమిస్తారు.

మీనం: చేపట్టిన పనుల్లో అనుకోని విజయాలు సాధిస్తారు. భాగస్వామ్య వ్యాపారాల్లో మీ అంచనాలు నిజమవుతాయి. దూరపు బంధువుల నుంచి అందే సమాచారం ఆనందాన్ని కలిగిస్తుంది. స్థిరాస్తి క్రయవిక్రయాలు అనుకూలంగా సాగుతాయి. వృత్తి, ఉద్యోగాల్లో నూతన ప్రోత్సాహకాలు అందుకుంటారు.

గమనిక: ఇవి సంప్రదాయ జ్యోతిష్య అంచనాలు మాత్రమే. వ్యక్తిగత నిర్ణయాలకు వీటిని ఏకైక ఆధారంగా తీసుకోరాదు.



నర్సాపూర్‌లో స్కూల్ బస్సుకు తప్పిన పెను ప్రమాదం.. 35 మంది విద్యార్థులు క్షేమం

మెదక్, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మెదక్ జిల్లా నర్సాపూర్‌లోని శ్రీ వత్సల్ గురుకుల పాఠశాలకు చెందిన స్కూల్ బస్సుకు పెను ప్రమాదం తప్పింది. బస్సు నడుపుతున్న సమయంలో డ్రైవర్ ప్రభాకర్‌కు అకస్మాత్తుగా ఫిట్స్ రావడంతో బస్సు అదుపుతప్పి ఫుట్‌పాత్ వైపు దూసుకెళ్లింది. ఈ ఘటనలో బస్సులో ప్రయాణిస్తున్న 35 మంది విద్యార్థులు తృటిలో ప్రమాదం నుంచి బయటపడి క్షేమంగా ఉన్నారు. అదుపుతప్పిన బస్సు ఫుట్‌పాత్ సమీపంలో నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలను ఢీకొట్టడంతో యాదగిరికి చెందిన ద్విచక్ర వాహనం పూర్తిగా ధ్వంసమైంది. అదే ప్రాంతంలో విద్యుత్ సరఫరా అవుతున్న రెండు ట్రాన్స్‌ఫార్మర్లు ఉండటంతో బస్సు వాటిని ఢీకొని ఉంటే ప్రమాద తీవ్రత మరింత పెరిగి ఉండేదని స్థానికులు ఆందోళన వ్యక్తం చేశారు. ఒక్కసారిగా చోటుచేసుకున్న ఈ ఘటనతో విద్యార్థులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. డ్రైవర్‌కు అకస్మాత్తుగా ఫిట్స్ రావడమే ప్రమాదానికి కారణమని సమాచారం. విద్యార్థుల ప్రాణాలకు ఎలాంటి ప్రమాదం జరగకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.



ద్విచక్ర వాహనంపై ఐదుగురు ప్రయాణం.. విద్యార్థులకు తల్లిదండ్రుల సమక్షంలో ట్రాఫిక్ పోలీసుల కౌన్సెలింగ్

సూర్యాపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్ జిల్లా కో ఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): ద్విచక్ర వాహనంపై ఐదుగురు విద్యార్థులు ప్రయాణిస్తున్న విషయాన్ని గుర్తించిన సూర్యాపేట పట్టణ ట్రాఫిక్ పోలీసులు వారిని అడ్డుకుని తల్లిదండ్రుల సమక్షంలో కౌన్సెలింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ట్రాఫిక్ ఎస్ఐ యాదవేందర్ రెడ్డి విద్యార్థులకు రోడ్డు భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. ఒకే ద్విచక్ర వాహనంపై పరిమితికి మించి ప్రయాణించడం అత్యంత ప్రమాదకరమని, ఇలాంటి నిర్లక్ష్యపు చర్యల వల్ల వాహనదారులతో పాటు రహదారిపై ప్రయాణించే ఇతరులు కూడా ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. మరోసారి ఇలాంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడితే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు వాహనాలు ఇచ్చే విషయంలో బాధ్యతగా వ్యవహరించాలని, ట్రాఫిక్ నిబంధనలపై వారికి అవగాహన కల్పించాలని సూచించారు. యువత, విద్యార్థులు సరదా కోసం చేసే నిర్లక్ష్యపు ప్రయాణాలు ప్రాణాల మీదకు తెస్తాయని, తమ ప్రాణాలతో పాటు ఎదుటివారి ప్రాణాలను కూడా ప్రమాదంలోకి నెట్టవద్దని ఎస్ఐ యాదవేందర్ రెడ్డి హితవు పలికారు. రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి బాధ్యతని, ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ క్షేమంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు.

జయ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.. జాతీయ నాయకులు, దేవతామూర్తుల వేషధారణలో చిన్నారుల సందడి



సూర్యాపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్ జిల్లా కో ఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేటలోని జయ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల చిన్నారులు వివిధ జాతీయ నాయకులు, దేవతామూర్తుల వేషధారణలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. విద్యార్థులు జవహర్‌లాల్ నెహ్రూ, భారతమాత, తెలంగాణ తల్లి తదితరుల వేషధారణలో ముస్తాబై వేడుకలకు ప్రత్యేక శోభను తీసుకొచ్చారు. చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు తల్లిదండ్రులను, ఉపాధ్యాయులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ జయ శేణుగోపాల్, డైరెక్టర్లు జెట్ల పద్మ, బింగి జ్యోతి విద్యార్థులను అభినందించారు. కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన తల్లిదండ్రులకు, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. వివిధ విభాగాల్లో ఉత్తమ ప్రదర్శన కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసి ప్రోత్సహించారు. చిన్నారుల ఆటపాటలు, సాంస్కృతిక ప్రదర్శనలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.

తిరుమలాపూర్ అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



శంకరంపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్): మెదక్ జిల్లా శంకరంపేట మండలం తిరుమలాపూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో నవంబర్ 14 బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ చిన్నారులు, కిశోర బాలికలు, తల్లులు, గ్రామ ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం బాలల దినోత్సవ ప్రాముఖ్యతను చిన్నారులకు వివరిస్తూ పలు కార్యక్రమాలు నిర్వహించారు. పిల్లల్లో విద్య, ఆరోగ్యం, క్రమశిక్షణ, పరిశుభ్రత, మంచి అలవాట్లపై అవగాహన కల్పించారు. చిన్నారుల ఆటపాటలు, సందడితో అంగన్‌వాడీ కేంద్రం సందడిగా మారి వేడుకలు ఆనందోత్సాహాల మధ్య కొనసాగాయి. ఈ సందర్భంగా ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాలల సంతోషం, వారి సమగ్ర వికాసమే ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి పునాది అని తెలిపారు.



ఓఆర్ఆర్ ఎగ్జిట్-2 వద్ద డ్రగ్స్ పట్టివేత.. బెంగళూరుకు చెందిన యువకుడు అరెస్ట్

పటాన్‌చెరు, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి బి. డేవిడ్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు ఓఆర్ఆర్ ఎగ్జిట్-2 పరిధిలోని గద్దర్ సర్కిల్ సమీపంలో కొల్లూరు పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో ఎండీఎంఏ డ్రగ్స్ పట్టుబడ్డాయి. ఈ ఘటనకు సంబంధించి బెంగళూరుకు చెందిన గోసంగి వెంకట సాయి చరణ్ (27) అనే యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం నిందితుడి వద్ద నుంచి ఐదు గ్రాముల ఎండీఎంఏ డ్రగ్స్‌తో పాటు ఒక మొబైల్ ఫోన్, బలెనో కారును స్వాధీనం చేసుకున్నారు. నిందితుడు బెంగళూరులో సుమారు రూ.12 వేల విలువైన డ్రగ్స్ కొనుగోలు చేసి, వాటిని హైదరాబాద్‌లో ఇద్దరు వ్యక్తులకు విక్రయించేందుకు తీసుకొచ్చినట్లు ప్రాథమిక విచారణలో వెల్లడైందని పోలీసులు తెలిపారు. పక్కా సమాచారంతో గద్దర్ సర్కిల్ సమీపంలో తనిఖీలు నిర్వహించి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన కొల్లూరు పోలీసులు నిందితుడిని అరెస్టు చేసి న్యాయస్థానంలో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలని, డ్రగ్స్ అక్రమ రవాణా, విక్రయాలకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు. డ్రగ్స్ సరఫరా, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తూ అక్రమ కార్యకలాపాలకు అడ్డుకట్ట వేస్తామని స్పష్టం చేశారు.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఐఏఎస్ అధికారి రాజీవ్ హనుమంతుకు మంత్రి పొంగులేటి పరామర్శ

నవంబర్ 15 (సందేశం టైమ్స్): నెల్లూరు జిల్లా అనంతసాగరం మండలం చాపరాళ్లపల్లి సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో గాయపడిన తెలంగాణ రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్స్ శాఖ ఐజీ, ఐఏఎస్ అధికారి రాజీవ్ హనుమంతును రాష్ట్ర రెవెన్యూ, గృహనిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్‌లో పరామర్శించారు. తిరుమల నుంచి శ్రీశైలం వెళ్తున్న సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో రాజీవ్ హనుమంతుతో పాటు ఆయన కుటుంబ సభ్యులు గాయపడిన విషయం తెలుసుకున్న మంత్రి వెంటనే స్పందించి ఫోన్ ద్వారా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరుతో పాటు కుటుంబ సభ్యులకు అయిన గాయాలు, ప్రస్తుతం అందుతున్న వైద్య చికిత్స వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రాజీవ్ హనుమంతు కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పిన మంత్రి, ఎలాంటి ఆందోళన చెందవద్దని, మెరుగైన వైద్య సేవలు పొందాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం తరఫున అన్ని విధాలా సహాయ సహకారాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. వైద్య చికిత్స విషయంలో ఎలాంటి ఇబ్బందులు ఎదురైనా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు. రాజీవ్ హనుమంతు, ఆయన కుటుంబ సభ్యులు త్వరగా కోలుకుని సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆకాంక్షించారు.

అనాథ, నిరాశ్రయ చిన్నారులకు మెరుగైన భవిష్యత్తు కల్పించడమే లక్ష్యం

సూర్యాపేట, నవంబర్ 15 (సందేశం టైమ్స్ ప్రతినిధి): జాతీయ బాలల దినోత్సవం, భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని సూర్యాపేట జిల్లా కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన బాల సదనం, శిశు గృహాలను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ శనివారం లాంఛనంగా ప్రారంభించారు. రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది జిల్లాల్లో ఏర్పాటు చేసిన శిశు గృహాలు, రెండు బాల సదనాలను రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) హైదరాబాద్ నుంచి వర్చువల్ విధానంలో ప్రారంభించగా, అందులో భాగంగా సూర్యాపేటలోని కేంద్రాలను కలెక్టర్ ప్రారంభించారు. అనంతరం పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, అనాథ, నిరాశ్రయ చిన్నారులకు మెరుగైన వసతి, విద్య, వైద్యం, సంరక్షణ అందించడంలో బాల సదనాలు, శిశు గృహాలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. చిన్నారుల్లో దాగి ఉన్న సృజనాత్మకత, ప్రతిభ, నైపుణ్యాలను చిన్నప్పటి నుంచే గుర్తించి ప్రోత్సహించాలని సూచించారు. ఈ సందర్భంగా చిన్నారుల కోసం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించి, మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ, అదనపు కలెక్టర్ హరి సింగ్, జిల్లా సంక్షేమ అధికారి నరసింహారావు, మున్సిపల్ చైర్‌పర్సన్ నందిత, చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ రమణారావు, కమిటీ సభ్యులు, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికుమార్, బాల సదనం సూపరింటెండెంట్ అక్షిత, మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది, సఖీ కేంద్రం, మిషన్ శక్తి ప్రతినిధులు, బాల సదనం చిన్నారులు పాల్గొన్నారు.



సంగారెడ్డి పట్టణ అభివృద్ధికి పెద్దపీట.. రూ.55 లక్షలతో సీసీ రోడ్డు, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులకు శ్రీకారం

నవంబర్ 11 (సందేశం టైమ్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్): సంగారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో మౌలిక సదుపాయాల అభివృద్ధే లక్ష్యంగా చేపట్టిన పనులకు మున్సిపల్ చైర్మన్ కూన వనిత సంతోష్ శ్రీకారం చుట్టారు. పట్టణంలోని 9వ వార్డు సప్తగిరి కాలనీలో రూ.45 లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను, 35వ వార్డులో రూ.10 లక్షల వ్యయంతో చేపట్టనున్న అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంగారెడ్డి పట్టణంలోని ప్రతి వార్డులో ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను కల్పించడమే లక్ష్యంగా అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ప్రారంభించిన పనులను నాణ్యతా ప్రమాణాలతో, నిర్ణీత గడువులోగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు శ్రీలత శ్రీశైలం, నర్సమ్మ ప్రసాద్, సంగీత మహేష్, సతీష్ రెడ్డి, వంశీ, శైలేష్ రెడ్డి, రవి నాయక్, కాంగ్రెస్ నాయకులు సురేష్, కిరణ్, రమేష్‌తో పాటు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



ఇందిరమ్మ ఇళ్లలో దీపావళి వెలుగుల సంబరాలు.. నిరుపేదలందరికీ సొంతింటి కల నెరవేర్చడమే లక్ష్యం: కాంగ్రెస్ నాయకులు

నవంబర్ 11 (సందేశం టైమ్స్ తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ బి. సంగమేశ్వర్): సంగారెడ్డి జిల్లా పటాన్‌చెరు నియోజకవర్గంలోని జిన్నారం మున్సిపాలిటీ కేంద్రంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ఇందిరమ్మ ఇళ్ల పథకం లబ్ధిదారులతో కలిసి కాంగ్రెస్ పార్టీ నాయకులు దీపావళి సంబరాలు నిర్వహించారు. జిన్నారం 18వ వార్డు కౌన్సిలర్ ఎర్రవల్లి దీనా ప్రవీణ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో లబ్ధిదారులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొని ఆనందోత్సాహాల మధ్య పండుగను జరుపుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా నిరుపేద కుటుంబాలకు సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి చేస్తోందని తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని కుటుంబాలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేసి వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రతి నిరుపేద కుటుంబానికి సొంత ఇల్లు అందేలా తమ వంతు ప్రయత్నం కొనసాగిస్తామని, ఇల్లు లేదని ఏ ఒక్క పేద కుటుంబం ఆందోళన చెందకుండా ప్రభుత్వానికి నివేదిక అందించి అర్హులందరికీ ఇందిరమ్మ ఇళ్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శంకరయ్య, గోకర వెంకటేష్, పల్నాటి భాస్కర్, యనగండ్ల నరేందర్, వడ్ల నరేష్, అనిల్, లాలు తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నవీన ఓణీల వేడుకకు ముఖ్య అతిథిగా హాజరైన లింగాల కమల్ రాజు



నవంబర్ 11 (సందేశం టైమ్స్) ఖమ్మం జిల్లా చింతకాని మండలం నాగులవంచ రైల్వే కాలనీలో కోపూరి నవీన్, కళ్యాణి దంపతుల కుమార్తె నవీన ఓణీల వేడుక ఘనంగా నిర్వహించారు. ఈ శుభకార్యానికి మాజీ ఎమ్మెల్యే లింగాల కమల్ రాజు ముఖ్య అతిథిగా హాజరై చిన్నారి నవీనను ఆశీర్వదించి, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింతకాని మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు, ప్రస్తుత మరియు మాజీ సర్పంచులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు పాల్గొని వేడుకను సందడిగా నిర్వహించారు.

రోడ్డు ప్రమాద బాధితులకు రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్యం.. పీఎం రహత్ పథకాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి: నర్సాపూర్ ఎస్ఐ రంజిత్ రెడ్డి



నర్సాపూర్, నవంబర్ 10 (సందేశం టైమ్స్ ప్రతినిధి): రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన బాధితులకు ఆర్థిక ఇబ్బందుల కారణంగా వైద్య చికిత్స ఆలస్యం కాకుండా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పీఎం రహత్ పథకం ద్వారా గరిష్ఠంగా రూ.1.50 లక్షల వరకు నగదు రహిత వైద్య చికిత్స పొందవచ్చని నర్సాపూర్ సబ్ ఇన్‌స్పెక్టర్ రంజిత్ రెడ్డి తెలిపారు. ఈ పథకం కింద ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా ఏడు రోజుల వరకు వైద్య చికిత్స పొందే అవకాశం ఉందని, బాధితుల ఆదాయంతో సంబంధం లేకుండా పథకం నిబంధనల ప్రకారం అర్హులైన వారికి ఈ సదుపాయం వర్తిస్తుందని వివరించారు. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులు, పట్టణ, గ్రామీణ రహదారులపై జరిగే మోటారు వాహన ప్రమాదాల్లో గాయపడిన వారికి గుర్తింపు పొందిన ఆసుపత్రుల్లో నగదు రహిత చికిత్స అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే అత్యవసర సహాయం కోసం 112కు ఫోన్ చేయాలని, క్షతగాత్రులను వీలైనంత త్వరగా సమీపంలోని పీఎం రహత్ పథకం పరిధిలోని గుర్తింపు పొందిన ఆసుపత్రికి తరలించాలని సూచించారు. ఆసుపత్రి సిబ్బందికి పీఎం రహత్ పథకం కింద వైద్య చికిత్స అందించాలని తెలియజేయాలని కోరారు. రోడ్డు ప్రమాద బాధితులకు సహాయం చేయడానికి ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, డబ్బుల సమస్యతో ఎవరూ వైద్య చికిత్సకు దూరం కాకూడదనే ఉద్దేశంతో కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని తెలిపారు. ఈ పథకంపై ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలని, కుటుంబ సభ్యులు, స్నేహితులు, గ్రామ ప్రజలు, వాట్సాప్ గ్రూపుల ద్వారా సమాచారాన్ని ప్రచారం చేయాలని ఎస్ఐ రంజిత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ప్రతి ఒక్కరి అప్రమత్తత మరొకరి ప్రాణాలను కాపాడగలదని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు.



వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి.. నవంబర్ నెలాఖరుకు అన్ని పనులు పూర్తి కావాలి: కలెక్టర్ దివాకర టి.ఎస్

నవంబర్ 11 (సందేశం టైమ్స్ ఖమ్మం జిల్లా ఇంచార్జ్ శెట్టి సురేష్) ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు మౌలిక సదుపాయాల పనులను యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. ఖమ్మం నగరపాలక సంస్థ 15వ డివిజన్ పరిధిలోని వెలుగుమట్ల మోడల్ కాలనీని ఆయన క్షేత్రస్థాయిలో సందర్శించి ఇళ్ల నిర్మాణాల పురోగతిని, అంతర్గత రహదారులు, డ్రైనేజీ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణాల ప్రస్తుత స్థితిగతులను అధికారులను అడిగి తెలుసుకుని పలు సూచనలు చేశారు. కాలనీలో మొత్తం 300 ఇందిరమ్మ ఇళ్లకు మంజూరు లభించిందని, క్షేత్రస్థాయి నివేదిక ప్రకారం ఇప్పటివరకు 22 ఇళ్ల నిర్మాణాలు పూర్తయి ఫినిషింగ్ దశకు చేరుకున్నాయని తెలిపారు. మరో 119 ఇళ్లకు స్లాబ్ పనులు పూర్తయ్యాయని, 59 ఇళ్లు రూఫ్ లెవల్‌లో ఉండగా, 98 ఇళ్లు బేస్‌మెంట్ స్థాయిలో ఉన్నాయని వివరించారు. మిగిలిన నిర్మాణ పనులను కూడా వేగవంతం చేసి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సూచించారు.

లబ్ధిదారుల ఖాతాల్లో ప్రతి సోమవారం నిధుల జమ

ఇళ్ల నిర్మాణాలకు సంబంధించి లబ్ధిదారులకు ఆర్థిక ఇబ్బందులు తలెత్తకుండా నిర్మాణ దశను బట్టి ప్రతి సోమవారం నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో ప్రభుత్వం నిధులు జమ చేస్తోందని కలెక్టర్ తెలిపారు. ఇప్పటివరకు వివిధ నిర్మాణ దశల్లో ఉన్న 205 ఇళ్లకు సంబంధించి చెల్లింపులు పూర్తయ్యాయని, మిగిలిన పెండింగ్ బిల్లులను కూడా త్వరితగతిన విడుదలయ్యేలా చర్యలు తీసుకుంటున్నామని పేర్కొన్నారు. నిర్మాణాల వేగాన్ని మరింత పెంచేందుకు 133 మంది లబ్ధిదారులకు స్వయం సహాయక సంఘాల ద్వారా రుణాలు అందించినట్లు వెల్లడించారు. లబ్ధిదారులు ఇళ్ల నిర్మాణాలను త్వరగా పూర్తి చేసుకునేలా అధికారులు నిరంతరం సమన్వయం చేసుకోవాలని ఆదేశించారు.

రోడ్లు, డ్రైనేజీ, విద్యా, వైద్య సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

మోడల్ కాలనీలో నివసించే ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించేందుకు నిర్మిస్తున్న బస్తీ దవాఖానా, ప్రభుత్వ పాఠశాల, అంగన్వాడీ కేంద్రాల భవన నిర్మాణ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ సూచించారు. కాలనీలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ నిర్మాణ పనులు ప్రస్తుతం పురోగతిలో ఉన్నాయని, వాటిని కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. నవంబర్ నెలాఖరు నాటికి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలతో పాటు అన్ని మౌలిక సదుపాయాల పనులు పూర్తి చేసి వెలుగుమట్ల మోడల్ కాలనీని ఆదర్శ కాలనీగా తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాల విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని, ఇంజనీరింగ్ అధికారులు నిరంతరం క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ చేపట్టాలని దిశానిర్దేశం చేశారు. కలెక్టర్ పర్యటనలో హౌసింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, డీఈ కె. జగ్రామ్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ డీఈ నవ్యజ్యోతి, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ జయచంద్ర, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



పేరెంట్–టీచర్ సమావేశానికి హాజరై విద్యార్థుల సమస్యలు అడిగి తెలుసుకున్న సర్పంచ్ బంజ లావణ్య రవి

వెల్దుర్తి, నవంబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరిల్లా గ్రామంలో నిర్వహించిన పేరెంట్–టీచర్ సమావేశానికి గ్రామ సర్పంచ్ బంజ లావణ్య రవి హాజరై విద్యార్థుల సమస్యలు, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు అందిస్తున్న విద్యాబోధన, మధ్యాహ్న భోజనం, ఉదయం అందించే అల్పాహారం తదితర అంశాలపై విద్యార్థులతో నేరుగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు పౌష్టికాహారం అందించడం ఎంతో ముఖ్యమని ఆమె పేర్కొన్నారు. పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అవసరమైన సౌకర్యాల గురించి ఉపాధ్యాయులు, తల్లిదండ్రులతో చర్చించారు. విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తు కోసం ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పాఠశాల అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని సర్పంచ్ బంజ లావణ్య రవి తెలిపారు.



అనంతసాగర్‌లో నూతన గృహ ప్రవేశ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే చింత ప్రభాకర్...

నవంబర్ 11 (సందేశం టైమ్స్) తెలంగాణ స్టేట్ కోఆర్డినేటర్ బి.సంగమేశ్వర్).సంగారెడ్డి జిల్లా అనంతసాగర్ గ్రామంలో కుమార్ నూతనంగా నిర్మించుకున్న ఇంటి గృహ ప్రవేశ కార్యక్రమానికి సంగారెడ్డి ఎమ్మెల్యే చింత ప్రభాకర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుమార్ కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు.అనంతరం గ్రామ సర్పంచ్ నివాసానికి వెళ్లిన ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను సర్పంచ్ కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ఆత్మీయంగా స్వాగతించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేను సర్పంచ్ ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధి, ప్రజా సమస్యలు, స్థానిక పరిస్థితులపై నాయకులు పరస్పరం చర్చించుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ గ్రామాభివృద్ధికి కృషి చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు వెంటనే నిధులు మంజూరు చేయాలి



సంగారెడ్డి, నవంబర్ 11 (సందేశం టైమ్స్) మెదక్ జిల్లా ఇన్‌చార్జి అనిల్ కుమార్): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే చేయూత పింఛన్లు, రాజీవ్ యువ వికాసం పథకాలకు నిధులు మంజూరు చేసి అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు, స్వయం ఉపాధి రుణాలు అందించాలని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ప్రభుగౌడ్ డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా బీసీ సంక్షేమ సంఘం కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలకు వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు. అదేవిధంగా నిరుపేదలకు ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేసి ఆదుకోవాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బీసీ సంక్షేమ సంఘం నిరంతరం కృషి చేస్తుందని, రాబోయే రోజుల్లో ప్రజా సమస్యలపై ఉద్యమాలు చేపట్టి పోరాటం కొనసాగిస్తామని ప్రభుగౌడ్ స్పష్టం చేశారు. జిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు పట్టోళ్ల మల్లికార్జున పాటిల్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కార్యవర్గ అధ్యక్షుడు, మాజీ మార్కెట్ కమిటీ అధ్యక్షుడు ప్రభుగౌడ్, ఉపాధ్యక్షుడు డి. కిష్టయ్య, ప్రధాన కార్యదర్శులు పార్వతి కృష్ణ, నాగరాణి, జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షుడు కె. అంజనేయులు, ప్రధాన కార్యదర్శి జె. రాజేశ్వర్ స్వామి, కోశాధికారి సుధాకర్ గౌడ్, ఉపాధ్యక్షులు శ్రీధర్, మహేందర్, ముఖ్య సలహాదారు కరంజిత్ సింగ్, కార్యదర్శులు గౌలీశ్వర్, శ్రీనివాస్, ప్రవీణ్, మహేష్, సభ్యులు యాదగిరి, రవీందర్ పాల్గొన్నారు. అలాగే యూత్ కమిటీ అధ్యక్షుడు జావిద్, మహిళా కమిటీ అధ్యక్షురాలు మంజుల గౌడ్, కార్యనిర్వాహక అధ్యక్షురాలు మానస, కార్యదర్శి వీరమణి, సదాశివపేట మండల అధ్యక్షురాలు మౌనిక తదితరులు పాల్గొన్నారు.



పేదల సొంతింటి కలను సాకారం చేస్తున్న ప్రజాప్రభుత్వం – శేరి వెంకట్ రెడ్డి, మొరబోయిన కృష్ణ

అందోల్, నవంబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి) సంగారెడ్డి జిల్లా అందోల్ మండల్ లో పేదల సొంతింటి కలను సాకారం చేస్తూ వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపడమే ప్రజాప్రభుత్వ లక్ష్యమని మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ శేరి వెంకట్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు మొరబోయిన కృష్ణ అన్నారు. రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సి. దామోదర్ రాజనర్సింహా ఆదేశాల మేరకు ప్రభుత్వం నిర్వహిస్తున్న 'మా ఇందిరమ్మ ఇంట్లో దీపావళి' కార్యక్రమంలో భాగంగా ఆదివారం అందోల్ మండలం కంసాన్‌పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇంటి లబ్ధిదారు చాకలి లక్ష్మి రవి నివాసంలో దీపావళి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి ఇంటి ముందు దీపాలు వెలిగించి, ఇంటికి ప్రత్యేక స్టిక్కర్ అంటించి, గ్రూప్ ఫొటోలు దిగారు. తమ సొంతింటిలో తొలిసారిగా దీపావళి పండుగ జరుపుకోవడం పట్ల లక్ష్మి రవి కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శేరి వెంకట్ రెడ్డి, మొరబోయిన కృష్ణ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా పేద కుటుంబాలకు సొంతింటి కల నెరవేరుతోందని, నూతన గృహాల్లో దీపాలు వెలిగించి పండుగ జరుపుకోవడం ఎంతో సంతోషంగా ఉందని అన్నారు. పేదల జీవితాల్లో సంతోషం, భద్రత, కొత్త ఆశలు నింపడమే ఇందిరమ్మ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి దీపాలు వెలిగించి, టపాసులు కాల్చి దీపావళి సంబరాల్లో ఉత్సాహంగా పాల్గొని కుటుంబ సభ్యులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ బాలయ్య, వార్డు సభ్యులు వని రమాదేవి, దుర్గయ్య, మాజీ వార్డు సభ్యుడు మొరబోయిన లక్ష్మిదత్తు, నాయకులు మొరబోయిన ఈశ్వరయ్య, మన్నే దత్తయ్య, రామన్నగారి చంద్రయ్య, రామన్నగారి కిష్టయ్య, చాకలి యాదయ్య, చాకలి ఆశయ్య, చాకలి ఈశ్వర్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

బస్సు ఎక్కే క్రమంలో ప్రమాదం.. వ్యక్తి కాళ్లపై నుంచి వెళ్లిన వెనుక చక్రాలు





మెదక్ , నవంబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి) మెదక్ జిల్లా లో దుంపలకుంట ఎక్స్ రోడ్డు చౌరస్తా వద్ద బస్సు ఎక్కే క్రమంలో ఓ వ్యక్తి ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడిన ఘటన చోటుచేసుకుంది. మెదక్ నుంచి పటాన్‌చెరు వెళ్తున్న ఆర్టీసీ బస్సు వద్ద ప్రయాణికుడు ఎక్కేందుకు ప్రయత్నిస్తున్న సమయంలో అదుపుతప్పి కింద పడిపోయాడు. ఈ క్రమంలో బస్సు వెనుక చక్రాలు అతని కాళ్లపై నుంచి వెళ్లడంతో కాళ్లు తీవ్రంగా నుజ్జునుజ్జయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు పెద్దగా కేకలు వేస్తూ బస్సును ఆపాలని డ్రైవర్‌ను హెచ్చరించినప్పటికీ డ్రైవర్ వెంటనే స్పందించకుండా ముందుకు వెళ్లినట్లు ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. దీంతో కొంతదూరం వెళ్లిన తర్వాత స్థానికులు బస్సును ఆపి డ్రైవర్‌ను నిలదీశారు. అనంతరం స్థానికులు అంబులెన్స్‌కు సమాచారం అందించగా, సిబ్బంది వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తితో పాటు బస్సు డ్రైవర్‌ను ఆసుపత్రికి తరలించారు. గాయపడిన వ్యక్తి జోగిపేటకు చెందినవాడిగా గుర్తించినట్లు స్థానికులు తెలిపారు. ప్రమాదానికి బస్సు డ్రైవర్ నిర్లక్ష్యమే కారణమని ప్రత్యక్ష సాక్షులు ఆరోపిస్తున్నారు.

MDR ఫౌండేషన్ కార్యాలయంలో ఘనంగా దీపావళి వేడుకలు



పటాన్‌చెరు, నవంబర్ 11 (సందేశం టైమ్స్ స్టేట్ కోఆర్డినేటర్): దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని పటాన్‌చెరు పట్టణంలోని MDR ఫౌండేషన్ కార్యాలయంలో లక్ష్మీ పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు, MDR ఫౌండేషన్ కో-ఫౌండర్ మాద్రి పృథ్వీరాజ్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలందరికీ సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు కలగాలని అమ్మవారిని ప్రార్థించారు. అనంతరం మాద్రి పృథ్వీరాజ్ మాట్లాడుతూ దీపావళి పండుగ చీకటిపై వెలుగు, చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీక అని, ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆశ, ఆనందం, ప్రేమ, ఐకమత్యం వెల్లివిరియాలని ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరూ ఆనందోత్సాహాలతో పాటు సురక్షితంగా దీపావళి వేడుకలను జరుపుకోవాలని కోరారు. ఈ సందర్భంగా పటాన్‌చెరు నియోజకవర్గ ప్రజలతో పాటు తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ దీపావళి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాద్రి దేవేందర్ రాజు, ప్రవీణ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

సంగారెడ్డిలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల ముఖ్య సమావేశం.. హాజరుకానున్న జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి



సంగారెడ్డి, నవంబర్ 11(సందేశం టైమ్స్ ప్రతినిధి): సంగారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో ఈ నెల 11వ తేదీ బుధవారం సాయంత్రం 4 గంటలకు సంగారెడ్డి చౌరస్తాలోని పి.ఎస్.ఆర్. గార్డెన్స్‌లో ముఖ్య సమావేశం నిర్వహించనున్నట్లు టీం జగ్గారెడ్డి వెల్లడించింది. ఈ సమావేశానికి టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి, నిర్మలా జగ్గారెడ్డి పాల్గొననున్న నేపథ్యంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా హాజరై సమావేశాన్ని విజయవంతం చేయాలని టీం జగ్గారెడ్డి కోరింది.





రామకృష్ణాపురంలో ఎమ్మెస్ఎఫ్ గ్రామ కమిటీ ఎన్నిక.. అధ్యక్షుడిగా పగిడిపల్లి అభి ఏకగ్రీవ ఎన్నిక

చింతకాని, నవంబర్ 11 (సందేశం టైమ్స్ చింతకాని ప్రతినిధి): ఖమ్మం జిల్లా చింతకాని మండలం రామకృష్ణాపురం గ్రామంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ (ఎమ్మెస్ఎఫ్) గ్రామ కమిటీ ఎన్నికలు నిర్వహించారు. గ్రామంలోని పాత కాలనీలో గుంటి అరవింద్ అధ్యక్షతన, కొత్త కాలనీలో గద్దల మహేష్ అధ్యక్షతన జరిగిన సమావేశాలకు ఎమ్మెస్ఎఫ్ జిల్లా నాయకులు పగిడిపల్లి రవీంద్ర, చిర్రా ఉపేందర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భవిష్యత్తులో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ఎమ్మెస్ఎఫ్ గుండెకాయగా నిలవాలని, పీడిత కులాల గొంతుకగా మారి అణగారిన వర్గాల విద్యార్థులకు అండగా నిలవాలని పిలుపునిచ్చారు. అవసరమైతే కృష్ణ మాదిగ స్ఫూర్తితో ఎంతటి త్యాగాలకైనా సిద్ధంగా ఉండాలని అన్నారు. అనంతరం నిర్వహించిన గ్రామ కమిటీ ఎన్నికల్లో అధ్యక్షుడిగా పగిడిపల్లి అభిని ఏకగ్రీవంగా ఎన్నుకోగా, కమిటీ సభ్యులుగా గుడిపాటి యశ్వంత్, గుర్రం రక్షిత, బొప్పి భార్గవి, గుంటి త్రివేన్, పగిడిపల్లి మాధవి, గుంటి శ్రీనివాస్, భరత్‌లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్ఎఫ్ మండల అధ్యక్షుడు నారపోగు నాగేంద్రబాబు, కుక్కల దిలీప్, గ్రామ పెద్దలు పగిడిపల్లి వసంతరావు, రాయలమీర స్వామి, బుర్ర జయరాజు, పగిడిపల్లి పెద్ద బాలస్వామి, సోదరుల నాగేంద్రం, గుర్రం లాలు, గుంటి హుస్సేన్‌తో పాటు యువజన సభ్యులు గుడిపాటి గోపి, పగిడిపల్లి సాయి తేజ, ఏంపంగి బాలకృష్ణ, పగిడిపల్లి తేజ, బుర్ర ప్రేమ్ కుమార్, గద్దల అశోక్, పగిడిపల్లి గోపి, గుడిపాటి అరవింద్, పగిడిపల్లి నాగమణి, పగిడిపల్లి వీరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

పేరబోయిన గూడెం ఇసుక రీచ్ అక్రమాలను వెంటనే అరికట్టాలి.. చిత్తలూరు గ్రామ ఇసుక రీచ్ కమిటీ డిమాండ్



సూర్యాపేట, నవంబర్ 11 (సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): నాగారం మండలం పేరబోయిన గూడెం ఇసుక రీచ్‌లో జరుగుతున్న అక్రమాలను వెంటనే అరికట్టి, సూర్యాపేట జిల్లా పేరబోయిన గూడెం, నల్లగొండ జిల్లా శాలిగౌరారం మండలం చిత్తలూరు గ్రామాల మధ్య ఇసుక రీచ్ సరిహద్దులను స్పష్టంగా నిర్ణయించాలని నల్లగొండ జిల్లా శాలిగౌరారం మార్కెట్ కమిటీ చైర్మన్ పాదూరు శంకర్ రెడ్డి, చిత్తలూరు గ్రామ సర్పంచ్ గిరగాని వెంకన్న, గ్రామ ఇసుక రీచ్ కమిటీ అధ్యక్షుడు భీమగాని వెంకన్న డిమాండ్ చేశారు. ఈ మేరకు చిత్తలూరు గ్రామ ఇసుక రీచ్ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం సూర్యాపేట జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం ప్రజావాణిలో అదనపు కలెక్టర్ బి. హరి సింగ్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేరబోయిన గూడెం గ్రామానికి చెందిన కొందరు చిత్తలూరు గ్రామ సరిహద్దుల్లోకి వచ్చి ట్రాక్టర్ల ద్వారా ఇసుకను తరలిస్తున్నారని, దీనివల్ల భూగర్భ జలాలు అడుగంటిపోయే ప్రమాదం ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై గతంలో ఆర్డీఓ, మైనింగ్ శాఖ అధికారులకు వినతిపత్రాలు అందజేసినా పరిష్కారం లభించలేదని తెలిపారు. రెండు గ్రామాల మధ్య వివాదాలు మరింత తీవ్రరూపం దాల్చకుండా జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి ఇసుక రీచ్ సరిహద్దులను నిర్ణయించి తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిత్తలూరు గ్రామ ఉపసర్పంచ్ యన్నమల్ల శంకర్, మాజీ సర్పంచ్ బొమ్మగాని రవి, కోఆప్షన్ సభ్యులు దాసరి దేవచిత్త, సుంకరి వినీత్, చిలువేరు కిరణ్, యర్ర లక్ష్మి, రాచమల్ల సైదమ్మ, శంభయ్య, తేలుకుంట్ల జయమ్మ, పీరనాయకం జ్యోతి, నరేష్‌తో పాటు చిత్తలూరు గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



ప్రజా ఫిర్యాదులపై వేగంగా స్పందించి సమస్యలను పరిష్కరించాలి.. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్

సూర్యాపేట, నవంబర్ 11 (సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): సూర్యాపేట జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన పోలీస్ గ్రీవెన్స్ డే కార్యక్రమంలో జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ జిల్లా నలుమూలల నుంచి వివిధ సమస్యలపై వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. బాధితులు అందించిన వినతులను పరిశీలించి, ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులపై పోలీసులు తక్షణమే స్పందించాలని, సమస్యలను త్వరితగతిన పరిష్కరించి బాధితులకు భరోసా కల్పించాలని సంబంధిత పోలీసు అధికారులను ఆదేశించారు. ప్రజలకు అవసరమైన పోలీస్ సేవలు అందించడంతో పాటు వారి సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ప్రజల రక్షణ కోసం పోలీసు సిబ్బంది అనుక్షణం విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ప్రజలు గొడవలు, తగాదాలకు దూరంగా ఉండాలని, ఏవైనా సమస్యలు తలెత్తినప్పుడు దాడులకు పాల్పడకుండా ఇరు వర్గాలు పెద్దల సమక్షంలో సామరస్యపూర్వకంగా, చట్ట పరిధిలో సమస్యలను పరిష్కరించుకోవాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని ఎస్పీ స్పష్టం చేశారు.

సాయం చేయాలనే మంచి మనసుంటే కుల, మత, ప్రాంత భేదాలు అడ్డుకావు.. ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడమే నిజమైన మానవత్వం



సూర్యాపేట, నవంబర్ 11 (సందేశం టైమ్స్ సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి): కుల, మత, ప్రాంత భేదాలు చూడకుండా ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలనే మంచి మనసు ఉంటే చాలు, మానవత్వం ఎప్పుడూ మనిషిని ముందుండి నడిపిస్తుందని సూర్యాపేట జిల్లా కోఆర్డినేటర్ సోమయ్య కంభంపాటి పేర్కొన్నారు. గుంటూరు జిల్లా తెనాలికి చెందిన కార్తీక్ తన తల్లిదండ్రులతో కలిసి కారులో తెనాలి నుంచి హైదరాబాద్‌కు ప్రయాణిస్తుండగా, సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని బరాఖత్ గూడెం సమీపంలో జాతీయ రహదారిపై కారు మరమ్మతుకు గురై నిలిచిపోయింది. అదే మార్గంలో వెళ్తున్న సోమయ్య కంభంపాటి మొదట కారును గమనించినప్పటికీ, కొంతసేపటి తర్వాత తిరిగి అదే మార్గంలో వస్తున్న సమయంలో కారు ఇంకా అక్కడే నిలిచి ఉండటాన్ని గుర్తించి, వెళ్లి ఏమైందని అడిగి తెలుసుకున్నారు. కారు మరమ్మతుకు గురైందని వారు చెప్పడంతో కార్తీక్‌ను తన స్కూటీపై తీసుకెళ్లి సమీపంలోని మెకానిక్ షాపుల వద్ద ప్రయత్నించారు. ఆ సమయంలో మెకానిక్‌లు అందుబాటులో లేకపోవడంతో కోదాడలోని మెకానిక్‌కు ఫోన్ చేసి రప్పించారు. మెకానిక్ వచ్చి కారును కోదాడలోని గ్యారేజీకి తీసుకెళ్లగా, కారు మరమ్మతు పూర్తయ్యే వరకు సోమయ్య వారితోనే ఉండి, మరమ్మతు బిల్లును సైతం చెల్లించి, అనంతరం వారిని హైదరాబాద్ వెళ్లే జాతీయ రహదారి మార్గం వరకు తీసుకెళ్లి సురక్షితంగా పంపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు కార్తీక్‌తో గతంలో ఎలాంటి పరిచయం లేదని, కనీసం ముఖ పరిచయం కూడా లేకపోయినా ఆపదలో ఉన్నవారికి సాయం చేయాలనే ఆలోచనతో ముందుకు వచ్చానని తెలిపారు. నేటి సమాజంలో చాలామంది ఇతరుల సమస్యలను పట్టించుకోకుండా తమ పని తాము చూసుకుంటూ వెళ్లిపోతున్న పరిస్థితుల్లో, తోటి మనిషికి అవసరమైన సమయంలో అండగా నిలవడం ఎంతో ముఖ్యమని అన్నారు. మనిషి జీవితం ఎప్పుడు ఎలా ముగుస్తుందో ఎవరికీ తెలియదని, మనం చేయగలిగిన సాయాన్ని మాత్రం తప్పకుండా చేయాలని సూచించారు. సాయం పొందేవారు మనకు తెలిసినవారా, తెలియనివారా, మన ప్రాంతం వారా, ఇతర ప్రాంతాల వారా అనే భేదాలు చూడకుండా మానవత్వంతో స్పందించాలని, ఆశించకుండా చేసే సాయం ఏదో ఒక రూపంలో తిరిగి మనకే మంచిని కలిగిస్తుందని ఆయన పేర్కొన్నారు.

ప్రజాసేవకుల సేవలకు గుర్తింపు ఇవ్వడం అభినందనీయం.. అవార్డు కార్యక్రమంపై మన్నే పోచయ్య ప్రశంసలు



మునిపల్లి, నవంబర్ 11 (సందేశం టైమ్స్ ప్రతినిధి): ప్రజాసేవలో విశేష కృషి చేస్తున్న నాయకులను గుర్తించి సత్కరించేందుకు సంస్థ, దాని వ్యవస్థాపకులు ఒగ్గు సతీష్ సోదరులు నిర్వహిస్తున్న అవార్డుల కార్యక్రమం అభినందనీయమని సందేశం టైమ్స్ విలేకరి మన్నే పోచయ్య అన్నారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్న నాయకుల సేవలను గుర్తించి తగిన గౌరవం అందించే వేదికలు అరుదుగా ఉంటాయని, అలాంటి గొప్ప ఆలోచనతో అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించడం సంతోషకరమని పేర్కొన్నారు. ఈ అవార్డుల ద్వారా ప్రజాసేవకులను సత్కరించడమే కాకుండా, మరింత బాధ్యతతో ప్రజలకు సేవ చేయాలనే స్ఫూర్తిని అందిస్తున్నారని తెలిపారు. ప్రజల మధ్య ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయడమే నిజమైన నాయకత్వానికి నిదర్శనమని అన్నారు. ప్రజాక్షేత్రంలో పనిచేస్తున్న తమలాంటి వారికి ఈ కార్యక్రమం ఎంతో ప్రోత్సాహాన్ని అందిస్తుందని పేర్కొంటూ, కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న సంస్థకు, వ్యవస్థాపకులు ఒగ్గు సతీష్ సోదరులకు హృదయపూర్వక అభినందనలు, ధన్యవాదాలు తెలిపారు. భవిష్యత్తులో మరెందరో ప్రజాసేవకులకు ఈ వేదిక ద్వారా గుర్తింపు, గౌరవం లభించాలని ఆకాంక్షించారు.

రాష్ట్రంలో కొత్తగా 4.63 లక్షల మందికి పింఛన్లు మంజూరు.. నవంబర్ 19న బ్యాంకు ఖాతాల్లోకి నగదు!

హైదరాబాద్, నవంబర్ 16 (సందేశం టైమ్స్): తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా కొత్తగా 4,63,857 మందికి ప్రభుత్వం పింఛన్లు మంజూరు చేసింది. వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, గీత కార్మికులు, చేనేత కార్మికులకు ఈ నిర్ణయంతో ఆర్థిక భరోసా లభించనుంది. ఇప్పటికే మంత్రులు, ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా కొత్త లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాల పంపిణీ కార్యక్రమం కొనసాగుతోంది. ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19వ తేదీన లబ్ధిదారుల వ్యక్తిగత బ్యాంకు ఖాతాల్లోకి పింఛన్ నగదును జమ చేసేందుకు గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (SERP) ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సమాచారం. ఇందుకోసం ఆర్థిక శాఖ ఆమోదంతో ప్రభుత్వం అదనపు బడ్జెట్‌ను కూడా విడుదల చేసింది. కొత్తగా మంజూరైన పింఛన్లలో 2,77,894 మంది వితంతువులు, 1,00,224 మంది దివ్యాంగులు, 53,844 మంది ఒంటరి మహిళలు, 27,444 మంది గీత కార్మికులు, 4,451 మంది చేనేత కార్మికులు ఉన్నారు. జిల్లా వారీగా చూస్తే ఆదిలాబాద్‌లో 13,065, భద్రాద్రి కొత్తగూడెంలో 15,899, హనుమకొండలో 11,850, హైదరాబాద్‌లో 35,730, జగిత్యాలలో 11,097, జనగామలో 9,493, జయశంకర్ భూపాలపల్లిలో 6,457, జోగులాంబ గద్వాలలో 9,648, కామారెడ్డిలో 11,727, కరీంనగర్‌లో 14,284, ఖమ్మంలో 22,801, కొమురంభీం ఆసిఫాబాద్‌లో 7,712, మహబూబాబాద్‌లో 12,204, మహబూబ్‌నగర్‌లో 12,659, మంచిర్యాలలో 10,245, మెదక్‌లో 11,269, మేడ్చల్ మల్కాజిగిరిలో 25,671, ములుగులో 4,087, నాగర్‌కర్నూల్‌లో 11,873, నల్గొండలో 26,546, నారాయణపేటలో 7,405, నిర్మల్‌లో 8,953, నిజామాబాద్‌లో 18,481, పెద్దపల్లిలో 11,543, రాజన్న సిరిసిల్లలో 7,327, రంగారెడ్డిలో 30,232, సంగారెడ్డిలో 18,290, సిద్దిపేటలో 11,073, సూర్యాపేటలో 17,914, వికారాబాద్‌లో 14,587, వనపర్తిలో 8,300, వరంగల్‌లో 11,707, యాదాద్రి భువనగిరిలో 13,728 మందికి పింఛన్లు మంజూరైనట్లు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కొత్తగా పింఛన్లు మంజూరైన లబ్ధిదారులు తమ బ్యాంకు ఖాతాలు, ఆధార్ అనుసంధానం, ఇతర వివరాలను సరిచూసుకోవాలని సూచిస్తున్నారు. నవంబర్ 19న నగదు జమ ప్రక్రియ ప్రారంభమైతే రాష్ట్రవ్యాప్తంగా లక్షలాది పేద కుటుంబాలకు ఆర్థికంగా చేయూత లభించనుంది.

హరీశ్ రావు తండ్రి సంవత్సరీక కార్యక్రమానికి కేసీఆర్, కేటీఆర్.. సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు





హైదరాబాద్, నవంబర్ 16 (సందేశం టైమ్స్): బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష ఉపనేత, మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీశ్ రావు తండ్రి దివంగత తన్నీరు సత్యనారాయణ రావు ప్రథమ వర్ధంతి (సంవత్సరీక) కార్యక్రమం ఆదివారం హైదరాబాద్‌లోని కోకాపేటలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ అధినేత, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) హాజరై సత్యనారాయణ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం హరీశ్ రావును, ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. కుటుంబ సభ్యులతో కొద్దిసేపు గడిపి సత్యనారాయణ రావుతో తనకున్న కుటుంబ అనుబంధాన్ని గుర్తుచేసుకున్నారు. ఇదే కార్యక్రమానికి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) కూడా హాజరై దివంగత సత్యనారాయణ రావు చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి శ్రద్ధాంజలి అర్పించారు. కేటీఆర్ తన కుమారుడు హిమాన్షుతో కలిసి కార్యక్రమంలో పాల్గొని హరీశ్ రావు కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జోగినపల్లి సంతోష్ కుమార్, మాజీ కార్పొరేషన్ చైర్మన్ ఎర్రోళ్ల శ్రీనివాస్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు, కుటుంబ సభ్యులు, సన్నిహితులు పాల్గొని సత్యనారాయణ రావుకు నివాళులర్పించారు. కాగా, తన్నీరు సత్యనారాయణ రావు గత ఏడాది అక్టోబర్ 28న వృద్ధాప్య సంబంధిత అనారోగ్య సమస్యలతో కన్నుమూశారు. ఆయన మృతి సమయంలోనూ కేసీఆర్, కేటీఆర్ హరీశ్ రావు నివాసానికి చేరుకుని పార్థివదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఏడాది అనంతరం నిర్వహించిన ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో మరోసారి కుటుంబ సభ్యులు, బంధువులు, పార్టీ నాయకులు కలిసి ఆయన జ్ఞాపకాలను స్మరించుకున్నారు.

రైతు మహాప్రదర్శనతో ఎరుపెక్కిన నల్లగొండ.. సాయుధ పోరాట స్ఫూర్తిని చాటిన అన్నదాతల కదం తొక్కుడు!



నల్లగొండ, నవంబర్ 16 (సందేశం టైమ్స్): తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట చరిత్రకు నిలువెత్తు సాక్షిగా నిలిచిన నల్లగొండ జిల్లా కేంద్రం ఆదివారం ఎర్రజెండాల రెపరెపలతో, రైతాంగ నినాదాలతో ఎరుపెక్కింది. అఖిల భారత కిసాన్ సభ (AIKS) 36వ జాతీయ మహాసభల సందర్భంగా నిర్వహించిన రైతాంగ మహాప్రదర్శన పట్టణంలో అద్భుతమైన ప్రజా ఉద్యమ వాతావరణాన్ని సృష్టించింది. దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాల నుంచి తరలివచ్చిన రైతులు, రైతు సంఘాల నాయకులు, వ్యవసాయ కార్మికులు, మహిళలు, యువత, ప్రజాసంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో ప్రదర్శనలో పాల్గొని రైతాంగ ఐక్యతను చాటారు. నల్లగొండలోని మర్రిగూడ బైపాస్ నుంచి ప్రారంభమైన ఈ మహాప్రదర్శన ఎన్‌జీ కళాశాల మైదానం వరకు సుమారు నాలుగు కిలోమీటర్ల మేర సాగింది. ప్రదర్శనలో అడుగడుగునా రైతుల ఉత్సాహం ఉరకలెత్తగా, వీధివీధినా వినిపించిన విప్లవ నినాదాలు పట్టణమంతటా మారుమోగాయి. దింసా నృత్యాలు, కోలాటాలు, చెక్కభజనలు, డీజే చప్పుళ్లు, ఎడ్లబండ్ల సందడి ప్రదర్శనకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని గుర్తుచేసేలా ఎర్రజెండాలు చేతబూని రైతులు కదం తొక్కడం చూపరులను విశేషంగా ఆకట్టుకుంది. రెడ్‌షర్ట్ వాలంటీర్ల కవాతు, రైతు సంఘాల ప్రతినిధుల క్రమశిక్షణతో కూడిన ప్రదర్శన మహాసభలకు మరింత ప్రత్యేకతను తీసుకొచ్చాయి. రైతుల హక్కుల పరిరక్షణ, వ్యవసాయ రంగ సంక్షోభానికి పరిష్కారం, పంటలకు గిట్టుబాటు ధరలు, కనీస మద్దతు ధరకు చట్టబద్ధత, రైతుల రుణభారం తగ్గింపు, సాగునీటి సమస్యల పరిష్కారం, వ్యవసాయ కార్మికులకు ఉపాధి భద్రత వంటి కీలక అంశాలను జాతీయ స్థాయిలో చర్చించేందుకు ఈ మహాసభలు వేదికగా నిలుస్తున్నాయి. నవంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు నాలుగు రోజులపాటు జరిగే ఈ జాతీయ మహాసభల్లో దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి రైతు ఉద్యమ నాయకులు, ప్రతినిధులు, పరిశీలకులు పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన భారీ బహిరంగ సభకు సీపీఎం జాతీయ నాయకురాలు, మాజీ ఎంపీ బృందా కారత్, ఏఐకేఎస్ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అశోక్ ధావలే, ప్రధాన కార్యదర్శి డాక్టర్ విజూ కృష్ణన్‌తో పాటు పలువురు జాతీయ, రాష్ట్ర స్థాయి నాయకులు హాజరయ్యారు. మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆధ్వర్యంలోని స్వాగత కమిటీ మహాసభల నిర్వహణకు విస్తృత ఏర్పాట్లు చేసింది. మహాసభల సందర్భంగా నల్లగొండ క్లాక్‌టవర్ ప్రాంతంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన కూడా రైతులను ఆకర్షిస్తోంది. ఆధునిక వ్యవసాయ యంత్రాలు, అగ్రి డ్రోన్లు, నూతన సాగు పద్ధతులు, విత్తనాలు, ఎరువులు, నీటి పొదుపు పరికరాలపై రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. నాలుగు కిలోమీటర్ల మేర సాగిన రైతాంగ మహాప్రదర్శన నల్లగొండ చరిత్రలో మరో ప్రత్యేక ఘట్టంగా నిలవడంతో పాటు రైతాంగ ఐక్యత, పోరాట స్ఫూర్తి, హక్కుల సాధన కోసం సంఘటిత ఉద్యమాల ఆవశ్యకతను మరోసారి చాటిచెప్పింది. సాయుధ రైతాంగ పోరాట వారసత్వాన్ని స్మరించుకుంటూ వేలాది మంది రైతులు ఒకే వేదికపైకి రావడం జాతీయ మహాసభలకు విశేష ప్రాధాన్యతను తీసుకొచ్చింది.

రెండు జాతీయ పార్టీలకు తెలంగాణ ఆత్మగౌరవం అర్థం కాదు.. కాంగ్రెస్, బీజేపీ నేతల తీరుపై కేటీఆర్ విమర్శలు



హైదరాబాద్, నవంబర్ 16 (సందేశం టైమ్స్), ప్రతినిధి: రెండు జాతీయ పార్టీలైన కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణ రాష్ట్ర ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు (కేటీఆర్) సామాజిక మాధ్యమం 'ఎక్స్' (X) వేదికగా తీవ్ర స్థాయిలో విమర్శించారు. హైదరాబాద్ పర్యటన సందర్భంగా రాహుల్ గాంధీకి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు బాడీగార్డుల్లా వ్యవహరిస్తున్నారని, ఆయన బైక్ వెనుక పనివాళ్లలా పరుగులు తీయడం అవమానకరమని కేటీఆర్ ఆక్షేపించారు. మరోవైపు కేంద్ర హోంమంత్రి అమిత్ షా చెప్పులు మోస్తూ, ఆయన కాళ్లు మొక్కుతూ తెలంగాణకు చెందిన కేంద్ర మంత్రి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు దిగజారి ప్రవర్తిస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రజలు ఇచ్చిన పదవుల గౌరవాన్ని దిగజార్చే విధంగా కాంగ్రెస్, బీజేపీ నాయకుల ప్రవర్తన ఉందని, ఇది అత్యంత సిగ్గుచేటని కేటీఆర్ పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావమే ఆత్మగౌరవ పునాదులపై జరిగిందని, ఈ రెండు జాతీయ పార్టీలకు ఆ విలువ ఎన్నటికీ అర్థం కాదని కేటీఆర్ స్పష్టం చేశారు.

ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా భరోసా.. నవంబర్ 19న సీఎం చేతుల మీదుగా 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' ప్రారంభం



సూర్యాపేట, నవంబర్ 16 (సందేశం టైమ్స్), ప్రతినిధి: పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక రక్షణ కవచంగా తెలంగాణ ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రూపొందించిన 'ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం' (IKJBP) మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతిని పురస్కరించుకుని నవంబర్ 19న ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం కానుంది. కుల, మత, ఆదాయ భేదాలకు అతీతంగా కుటుంబంలో ఉపాధి పొందుతూ కుటుంబ పోషణకు ఆధారమైన 18 నుంచి 59 సంవత్సరాల మధ్య వయస్సు గల వ్యక్తికి (ఆధార్ పుట్టిన తేదీ ప్రామాణికంగా) అనుకోని ప్రమాదం లేదా మరణం సంభవిస్తే ఆ కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ లభించనుంది. కుటుంబంలో ఉపాధి పొందే వారిలో ఎవరికి బీమా చేయించాలనేది, అలాగే ఒకరు లేదా అంతకంటే ఎక్కువ మంది నామినీలను ఎంపిక చేసుకుని బీమా మొత్తాన్ని ఏ నిష్పత్తిలో పంపిణీ చేయాలనే విషయాన్ని కుటుంబ సభ్యులే నిర్ణయించుకునే వెసులుబాటు కల్పించారు. సూర్యాపేట జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ప్రత్యేక పర్యవేక్షణలో జిల్లాలోని 23 మండలాల్లోని 486 గ్రామ పంచాయతీల పరిధిలో 2,41,188 కుటుంబాలు, ఐదు మున్సిపాలిటీల పరిధిలోని 141 వార్డులలో 88,746 కుటుంబాలు వెరసి మొత్తం 3,29,974 కుటుంబాలకు లబ్ధి చేకూరేలా కార్యాచరణ సిద్ధం చేశారు. పథకంపై అవగాహన కల్పించేందుకు నవంబర్ 14 నుంచి 18 వరకు గ్రామాల్లో డప్పు చాటింపు, దండోరా ద్వారా, పట్టణాల్లో ప్రత్యేక కార్యక్రమాల ద్వారా విస్తృత ప్రచారం నిర్వహిస్తుండగా, నవంబర్ 19 నుంచి గ్రామ పంచాయతీలు, మున్సిపల్ వార్డులలో ఏర్పాటు చేసే ప్రత్యేక నమోదు కేంద్రాల ద్వారా అర్హుల వివరాలను పూర్తి పారదర్శకంగా డిజిటల్ విధానంలో నమోదు చేసి, కుటుంబ సభ్యుల అంగీకారంతో ప్రక్రియను పూర్తి చేయనున్నారు.

తెలంగాణ సాగునీటి ప్రాజెక్టులకు సహకరించండి.. ప్రధాని మోదీకి సీఎం రేవంత్ రెడ్డి విజ్ఞప్తి



న్యూఢిల్లీ, నవంబర్ 16 (సందేశం టైమ్స్), ప్రతినిధి: తెలంగాణలో పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టుల అనుమతులు, అంతర్రాష్ట్ర వివాదాల పరిష్కారానికి సహకరించాలని ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఆదివారం ప్రధాని అధికారిక నివాసంలో మోదీతో సమావేశమైన సీఎం, ప్రాణహిత నదిపై తుమ్మిడిహెట్టి ప్రాజెక్టును +152 మీటర్ల వద్ద నిర్మించేందుకు మహారాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించాలని కోరారు. ముంపు పరిహారం చెల్లించేందుకు సిద్ధంగా ఉన్నామని, ఈ ప్రాజెక్టు ద్వారా వెనుకబడిన, గిరిజన ప్రాంతాలకు గ్రావిటీ ద్వారా సాగు, తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పాలమూరు-రంగారెడ్డి, సీతమ్మ సాగర్, డిండి ఎత్తిపోతల పథకాలకు సుప్రీంకోర్టు తీర్పు నేపథ్యంలో పర్యావరణ, ఇతర చట్టబద్ధమైన అనుమతులను త్వరగా ఇప్పించాలని కోరారు. 70 నుంచి 90 శాతం పూర్తయిన ప్రాజెక్టుల కోసం 'సాస్కీ' కింద అదనంగా రూ.5,000 కోట్లు మంజూరు చేయాలని, సమ్మక్క సాగర్ ప్రాజెక్టుకు ఛత్తీస్‌గఢ్ నుంచి ఎన్ఓసీ ఇప్పించాలని, పీఎంకేఎస్‌వై కింద ఇంటిగ్రేటెడ్ సమ్మక్క సాగర్-సీతారామ ఎత్తిపోతలకు రూ.5,183 కోట్లు సహా ఇతర ప్రాజెక్టులకు నిధులు ఇవ్వాలని విన్నవించారు. ఇదే సందర్భంగా డిసెంబర్ 11 నుంచి 22 వరకు హైదరాబాద్ వేదికగా జరగనున్న 8వ 'ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026' ప్రారంభ, ముగింపు వేడుకలకు రావాలని ప్రధానిని ఆహ్వానించారు. అంతకుముందు కేంద్ర క్రీడా శాఖ మంత్రి మన్‌సుఖ్ మాండవీయతో కలిసి ఈ గేమ్స్ అధికారిక లోగో, మస్కట్‌లను సీఎం ఆవిష్కరించారు. ఈ సమావేశంలో మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, వాకిటి శ్రీహరి, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

కలెక్టరేట్‌లో బాలల ప్రజావాణి



సూర్యాపేట, నవంబర్ 16 (సందేశం టైమ్స్), ప్రతినిధి: బాలల హక్కుల వారోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 16న సూర్యాపేట జిల్లా కలెక్టరేట్‌లో పిల్లల ప్రజావాణి నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్‌లోని సాధారణ ప్రజావాణి ప్రాంగణంలో పిల్లల కోసం ప్రత్యేక డెస్క్ ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. బాలల హక్కులపై సమాజంలో అవగాహన పెంపొందించడంతో పాటు పిల్లలు ఎదుర్కొంటున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని వివరించారు. ఈ వేదిక ద్వారా ఆరోగ్య సేవలు, వైద్య సదుపాయాలు, పాఠశాలల్లో మౌలిక వసతులు, విద్యా సమస్యలు, గ్రామాలు, కాలనీల్లో పిల్లలకు అవసరమైన సదుపాయాలు, పాఠశాలలకు రవాణా సౌకర్యం, అంగన్‌వాడీ కేంద్రాలు, పౌష్టికాహారం, మధ్యాహ్న భోజనం, బాలల భద్రత, సంరక్షణ, రక్షణకు సంబంధించిన సమస్యలపై పిల్లలు నేరుగా అధికారులకు వినతిపత్రాలు అందజేయవచ్చని తెలిపారు. పిల్లల గొంతుకను జిల్లా స్థాయి అధికారులకు వినిపించి, వారి సమస్యలకు ప్రాధాన్యతనిస్తూ సకాలంలో పరిష్కారం చూపేందుకు కృషి చేస్తామన్నారు. ప్రభుత్వం అందించే హక్కులు, సేవలు, సంక్షేమ పథకాలపై పిల్లలకు అవగాహన కల్పించాలని సూచిస్తూ, జిల్లా ప్రజలు, సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ కోరారు.

పత్రిక పేరు : సందేశం టైమ్స్ (Sandesham Times) రిజిస్ట్రేషన్ నం. : TGTEL/25/A0348 , టైటిల్ కోడ్ : Sandhesham Times.ప్రచురణ స్థలం :3- 82 వాయిల సింగారం, అనంతగిరి మండలం,సూర్యాపేట జిల్లా, తెలంగాణ – 508206, ప్రచురణకర్త (Publisher): మద్దినేని నాగేశ్వర రావు, సంపాదకులు (Editor) : కాసే అమృత,మొబైల్ : 9052045435, ఈ–మెయిల్ : sandeshamtimes@gmail.com, వెబ్‌సైట్ : www.sandeshamtimes.com,ముద్రణ (Printed at) : సండే ప్రింటింగ్ ప్రెస్ (Sunday Printing Press)3-4297, సరస్వతి కాంప్లెక్స్, SVN కాలనీ, గుంటూరు,ఆంధ్రప్రదేశ్ – 522006.